
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 12, జనవరి 2025 | 16 పేజీలు



## రద్దీగా జాతీయ రహదారి

హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్తున్న వాహనాలు

బ్లాక్ స్పాట్ల వద్ద కొనసాగుతున్న పనులు

ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ శాఖ చర్యలు

జాతీయ రహదారిపై నిరంతర పర్యవేక్షణ

2వ పేజీలో...





# హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది.. కాంగ్రెస్ ప్రభుత్వమే

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఆదివాసుల శిక్షణ తరగతులకు ఆఖరి రోజు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



నాగార్జునసాగర్, ప్రభాతవార్త జనవరి 11

హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గత వారంరోజులుగా నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ప్రాజెక్టు హౌస్ లో ఏర్పాటుచేసిన ఆదివాసి, గిరిజన ప్రజా ప్రతినిధుల శిక్షణా శిబిరం ముగింపు సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ..దేశ చరిత్రలో ఎక్కడా

2 లో..



2వ పేజీలో...

## భూ నిర్వాసితుల పరిహారం....

# పరిహాసం..!

రెవెన్యూ అధికారుల దరహాసం

పెరిగిందని ఆరోపణలు

పునరావాస కేంద్రంలో భూములు

కోల్పోయిన రైతులకు మొండిచేయి

రెవిన్యూ అధికారుల తప్పిదంతో

అనర్హులకు అందిన పరిహారం

భూ నిర్వాసితుల నుండి లక్షల

రూపాయలు వసూలు చేసిన సర్వేయర్?

పునరావాస పనులు అడ్డుకున్న రైతులు

అర్హులైన వారికి పరిహారం చెల్లించాలని

రైతుల డిమాండ్

చింతపల్లి, ప్రభాతవార్త :

## భువనగిరిలో..

# ఉద్రిక్తత

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడి

కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం

కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కార్యాలయం ముందు బైఠాయింపు

సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు

అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

భువనగిరి రూరల్ జనవరి 11 ప్రభాతవార్త

బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడి నేపథ్యంలో భువనగిరిలో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహించిన కాంగ్రెస్ శ్రేణులు జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి చేసి కెసిఆర్, కేటీఆర్ ఫోటోలతోపాటు



కార్యాలయంలోని ఫర్నిచర్ ధ్వంసం చేశారు. కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ కార్యాలయం ముందు బైఠాయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి

2 లో..








# క్రీడా.. ఏదీ జాడ

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

కనిపించని క్రీడా పరికరాలు

కొరవడిన నిర్వహణ

లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

క్రీడలకు దూరమవుతున్న క్రీడాకారులు

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

భువనగిరి, ప్రభాత వార్త : గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని.. క్రీడలకు పెద్దపీట వేయాలని.. ఆటలతో ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో పల్లెల్లో ఆర్భాటంగా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. గ్రామానికొకటి కేటాయించి.. ఈ మేరకు రూ. లక్షల్లో నిధులు మంజూరు చేసి మైదానాలను సిద్ధం చేశారు. ఆ తర్వాత వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో అవి నేడు నిరుపయోగంగా మారాయి.

9వ పేజీలో...

# హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే..

(మొదటి పేజీ తరువాయి..)

లేనివిధంగా భూమిలేని నిరుపేదలకు జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయబోతున్నాం. ఒక్కో దఫా 6000 చొప్పున సంవత్సరంలో రెండు దఫాలుగా 12,000 భూమిలేని పేదల ఖాతాల్లో జమ చేస్తాం కాంగ్రెస్ శ్రేణులు ధైర్యంగా గ్రామాల్లో సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి.గిరిజనుల కోసం తెచ్చిన పీసా, అటవీ హక్కుల చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేస్తాం. అటవీ సంపదలో గిరిజనులకు హక్కులు అన్ని ఇందిరమ్మ రాజ్యంలో వస్తాయి. ఐటీడీఏలకు పునర్జీవం కల్పిస్తాం. కావలసిన బడ్జెట్ కేటాయిస్తాం, నిరుద్యోగులకు శిక్షణ ఇస్తాం, స్వయం ఉపాధిని కల్పిస్తాం .భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని, సామాన్యుల హక్కులను కాల రాయాలని పెద్ద కుట్ర జరుగుతుందని,రాజ్యాంగాన్ని రక్షిస్తే అది మనందరినీ రక్షిస్తుంది రాహుల్ గాంధీ ఈ మార్గంలో వేగంగా నడుస్తున్నారన్నారని అంతే వేగంగా కాంగ్రెస్ శ్రేణులు నడవాలని పిలుపునిచ్చారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తూచా తప్పకుండా.. సంపూర్ణంగా అమలు బాధ్యత నేనే తీసుకుంటాను, వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ కి సంబంధించి తాను చీఫ్ విప్ గా ఉన్న సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సమావేశపరిచి అధిష్టానానికి ఒక నివేదిక ఇచ్చి తూచా తప్పకుండా అమలు చేయాలని కోరామని ఆ తర్వాత తాను డిప్యూటీ స్పీకర్ గా ఉన్న సమయంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఆమోదం పొందిందని తెలిపారు. ఈ చట్టాన్ని మొదలుపెట్టిన వ్యక్తిగా, బిల్లును ఆమోదింప చేసిన వ్యక్తిగా నాకు సంపూర్ణ అవగాహన ఉందని ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా పార్టీ నాకు అవకాశం ఇచ్చింది, అమలు చేసే బాధ్యత తనపై సంపూర్ణంగా ఉందని తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం సర్వరోగ నివారిణిగా అభివర్ణించారు. అన్ని శాఖల సెక్రటరీలను సమావేశపరచి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ప్రకారం నిధుల కేటాయింపు జరుగుతుందా? లేదా? అని నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించాను. ఇప్పటికే రోడ్లు ,భవనాలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారని, మిగిలిన వారితో నివేదికలు తెప్పించి త్వరలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద 10 శాతం నిధులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదే... రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఉండటంతోనే సబ్ ప్లాన్ చట్టం అమలు చేయగలుగుతున్నామని ప్రజల్లో గట్టిగా ప్రచారం చేయాలని ఆదివాసీ ప్రజాప్రతినిధులను డిప్యూటీ సీఎం కోరారు. ఐటీడీఏలను పునర్జీవింప చేస్తాం, వాటికి కావాల్సిన బడ్జెట్ కేటాయించి నిరుద్యోగులకు శిక్షణ కల్పించి స్వయం ఉపాధిని కల్పిస్తాం అన్నారు.ఈ దేశ సంపద, వనరులు ఇక్కడి ప్రజలకే థామశా ప్రకారం అందాలి తప్ప కార్పోరేట్ శక్తులకు కాదు అన్నారు. భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని, రాజ్యాంగం ద్వారా సామాన్యులు పొందిన హక్కులను కాలరాసేందుకు కుట్ర జరుగుతుంది అన్నారు. రాష్ట్రంలో పీసా చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని 100 సంపూర్ణంగా అమలు చేస్తాం అన్నారు.ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు తాను చేపట్టిన పాదయాత్రలో ఇందిరమ్మ ప్రభుత్వం వస్తుందని ఇల్లు లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు చెప్పాను. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో హక్కులు కాదు మాట్లాడే స్వేచ్ఛను కోల్పోయాం అని రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చారు అని అన్నారు. తెచ్చుకున్న ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నామన్నారు.పది సంవత్సరాలుగా ఇల్లు లేని పేదలకు 22,500 కోట్లు ఖర్చుపెట్టి మొదటి దశలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్రంలో ఇల్లు నిర్మించనున్నామని అన్నారు. ఐదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం ఎస్సీ ఎస్టీలకు అదనంగా ఒక లక్ష రూపాయలు జత చేసి ఆరు లక్షల వ్యయంతో ఇల్లు నిర్మించనున్నామని,ఈ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అందించబోతున్నామన్నారు.సాగు యోగ్యమైన భూములన్నిటికీ రైతు భరోసా కింద జనవరి 26 నుంచి 12,000 జమ చేయబోతున్నాం. కాంగ్రెస్ వస్తే రైతు భరోసా ఉండదని బి.ఆర్. ఎస్ నేతలు ప్రచారం చేశారు కానీ మేము 10 వేలకు మరో రెండు వేలు కలిపి 12000 రైతుల ఖాతాలో జమ చేయబోతున్నాం అన్నారు.కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇవ్వబోతున్నామని,ఈ పథకాలన్నిటిని కాంగ్రెస్ కార్యకర్తలు ధైర్యంగా ఊరురా విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత చేపట్టాలన్నారు. దేశ స్వతంత్రం కోసం రాంజీ గోండు, కొమురం భీం, బిర్సా ముండా పెద్ద ఎత్తున పోరాటం చేశారని, దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు సైతం ఇచ్చేందుకు వెనుకాడని ధీరోదాతులు ఆదివాసీలు, గిరిజనులు అన్నారు.హక్కులను స్వేచ్ఛగా ప్రశ్నించే చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అన్నారు. పిసా, అటవీ హక్కులు, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, ఆర్ ఓ ఆర్, ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చట్టాలు ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన చట్టాలను అమలు చేసుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అందరి పైన ఉందని తెలిపారు.అటవీ హక్కుల చట్టం ద్వారా వచ్చిన భూముల్లో విద్యుత్ సౌకర్యం పొందేందుకు లైన్లో వేసే క్రమంలో అటవీ శాఖ నుంచి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో ఆ భూముల్లో సోలార్ పవర్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి, మోటార్ల ద్వారా ఆయా భూములు సాగులోకి తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు .సౌర శక్తి ఉత్పత్తికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వమే చేస్తుందని తెలిపారు.నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ జనాభాకు తగ్గకుండా 10 శాతానికి తగ్గకుండా నిధుల కేటాయింపులు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి తండాలో పంచాయతీ భవనం, స్కూల్ బిల్డింగ్, అంగన్ వాడీ కేంద్రాలను నిర్మిస్తామన్నారు. వైద్యసదుపాయానికి సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలోని నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.

వచ్చే నెల నుంచి లబ్ధిదారులకు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. 2029లో కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎస్సీలు, గిరిజనులకు సముచిత స్థానం ఉంటుందన్నారు. రోడ్డు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... బడుగులు బలహీన వర్గాల హక్కుల కోసం దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివాసీలతో కాంగ్రెస్ పార్టీకి పేగుబంధం అన్నారు. వీరితో పాటు నాగార్జునసాగర్ జై వీర్ రెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ , నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల పరిహారం.... పరిహాసం....!

**చింతపల్లి, ప్రభాతవార్త :**

రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా అన్నట్టుగా రెవెన్యూ అధికారులు తలుచుకుంటే అనర్హులకు కూడా పరిహారం అందించవచ్చని నిరూపించారు. పట్టేదారులను పక్కనపెట్టి పాత పహానిల ప్రకారం పరిహారం అందించడంతో అసలు పట్టేదారులు లబోదిబోమంటున్నారు. గత ప్రభుత్వం దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు చేపట్టిన డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా దేవరకొండ మండలం గొట్టిముక్కుల,పూసలరాం తండా,లింగన్నబావి, మర్రిగూడ మండలం నర్సిరెడ్డిగూడెం భూములతో పాటు గ్రామాలకు కూడా పూర్తిస్థాయిలో ఖాళీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో ప్రభుత్వం వారి భూములను ఇండ్లను తీసుకొని చింతపల్లి మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్లో పురారవాసం కల్పించేందుకు చర్యలు తీసుకుంది.ఇందులో భాగంగా మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్లో గల భూమి హైదరాబాద్నాగార్జునసాగర్ హైవే రహదారి పక్కనే ఉండడంతో ఆయా గ్రామాలలోని లబ్ధిదారులు మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్లో పునరావాసం కావాలని కోరడంతో వారికి ఇప్పటికే గొట్టిముక్కల లింగన్నబావి,పూసలరాం తండా గ్రామాలకు చెందిన సుమారు 110 మందికి ప్లాట్లు పంపిణీ చేశారు. రెండో విడతలో మర్రిగూడ మండలం నర్సిరెడ్డిగూడెం గ్రామంలోని భూములు ఇండ్లు కోల్పోయిన సుమారు 289 మంది రైతులకు 154 సర్వే నెంబర్లో ప్లాట్లు ఇచ్చేందుకు అధికార యంత్రాంగం సిద్ధం కాగా రైతులు అధికారులను అడ్డుకొని తమ భూములకు పరిహారం అందించకుండా ప్లాట్లు ఎలా పంపిణీ చేస్తారని ఆర్డిఓ ను నిలదీశారు. దీంతో అసలు విషయం బయటకు పొక్కింది. పరిహారం అందించేందుకు ప్రభుత్వం ఇప్పటికే మూడు విడుదల నోటిఫికేషన్ అర్హులైన రైతుల పేర్లను జారీ చేసింది.అసలు విషయం ఇక్కడే ఉంది.నోటిఫికేషన్ జారీ చేసేందుకు స్థానిక రెవెన్యూ యంత్రాంగం భూమి పట్టా పాస్ బుక్కు కలిగిఉండి,భూమిని సాగు చేసుకుంటున్న రైతులకు కాకుండా కొందరికి పాత పహానీలలో పేర్లు ఉన్న రైతులకు పరిహారం అందించారు.చక్రం తిప్పిన సర్వేయర్... మండల సర్వేయర్ ఈ వ్యవహారంలో పూర్తిగా చక్రం తిప్పినట్టు స్పష్టమవుతుంది.పాత పహానిల ప్రకారం రైతులను గుర్తించి ఒక దళారీ ద్వారా పహానిలలో పేర్లు ఉన్న రైతులను గుర్తించి సర్వే యర్ బేరసారాలకు దిగినట్టు తెలుస్తుంది.ఇందులో భాగంగా పాత పహానిలో ఉన్నా పేర్లను మాత్రమే పరిగణలోకి తీసుకొని పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగి ఉండి 20 సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న రైతులను పక్కనపెట్టి వారికి ఏలాంటి పరిహారం రాకుండా ఉన్నతాధికారులను సైతం పక్కదోవ పట్టించిన ఘనత సర్వేయర్ కే దక్కిందన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో సుమారు ఒక్కొక్క రైతు నుండి రెండు లక్షల నుండి మూడు లక్షల రూపాయల వరకు సర్వేయర్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, వసూళ్లకు పాల్పడ్డట్టు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.సర్వే సమయంలో భూమిని సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి వారికి పరిహారం అందించాల్సి ఉండగా అక్రమ వసూళ్లకు అలవాటు పడిన అధికారులు లక్షల రూపాయలు దండు కోవాలనే ఉద్దేశంతో ఈ అక్రమానికి తెరతీసినట్టు విమర్శలు వెలువెత్తుతున్నాయి.అసలు పట్టాదారుల పరిస్థితి ఏంటి...? మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్లో 98ఎకరాల భూమిని ప్రభుత్వం పునరావాసం క్రింద సేకరించింది.మొదటి విడత 2021 సంవత్సరంలో 8.21 ఎకరాలు నోటిఫికేషన్ జారీ చేయగా రెండో విడత 2022 సంవత్సరంలో 28.22 ఎకరాల భూమికి నోటిఫికేషన్ జారీ చేసింది. లబ్ధిదారులకు పురాణావాసం కల్పించింది.మూడో విడత 2023లో 26 ఎకరాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. రెండో విడుదల జారీ చేసిన నోటిఫికేషన్లో అసలు రైతులకు కాకుండా పహానిల ప్రకారం పరిహారం అందించడంతో అసలు రైతుల పరిస్థితి ఆగమ్య గోచారంగా మారింది.అసలు పట్టాదారులకు పరిహారం అందించకుండానే పునరావాసం నిర్మాణ పనులు సాగించడంతో గురువారం మండల కేంద్రానికి చెందిన నారాని అనంత తనకున్న 2.21 గుంట భూమిలో కడీలు పాతింది.దీంతో రెవిన్యూ, పోలీసు యంత్రాంగం వెళ్లి పనులను అడ్డుకున్నారు, ఈ సందర్భంగా రైతు అనంత మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి భూమి సాగు చేసుకుంటూ పట్టా పాస్ బుక్ కలిగి ఉన్న తమకు పరిహార అందించకుండా,మాకు భూమిని అమ్మిన వారికి పరిహారం ఎలా ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. మా పరిస్థితి ఏంటని అధికారులను ప్రశ్నించింది.ఇదిలా ఉండగా దోమకొండ సుశీల,సరికొండ ఈశ్వరమ్మ తో పాటు మరికొంతమంది రైతులు కూడా ఇప్పటికే ఆర్డిఓ ను కలెక్టర్ ను ఆశ్రయించి తమ గోడును వెల్లబిచ్చుకున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అర్హులైన రైతులను గుర్తించి పరిహారం అందించాలని రైతుల కోరుతున్నారు..పరిహారం అందించి... ఆదుకోండి.. .... నారని అనంత చింతపల్లి రైతు. ప్రభుత్వం చేపడుతున్న పునరావాస నివాస కేంద్రంలో తమకున్న 2.21గుంట భూమిని కోల్పోతున్నాను. తమకు రావాల్సిన పరిహారం అధికారుల తప్పిదంతో ఒకదోవ పట్టింది. మేము పూర్తిగా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాము. ఉన్న భూమి పునరావాసం కింద పోవడంతో ప్రస్తుతం దిక్కు తోచని స్థితిలో వున్నాము. అధికారులు స్పందించి తమ భూమికి పరిహారం అందించి ఆదుకోవాలి.

# రద్దీగా జాతీయ రహదారి

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)**

పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో సంక్రాంతి పర్వదినాన్ని అత్యంత ఘనంగా జరుపుకుంటారు. సంక్రాంతి వచ్చిందంటే తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఖాళీ అవుతుంది. హైదరాబాదులో ఉంటున్న ఆంధ్ర వారంతా తమ తమ స్వగ్రామాలకు సంక్రాంతికి తరలి వెళ్తారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి రెండు రోజులుగా వాహనాల రద్దీతో దర్శనమిస్తుంది. హైదరాబాదు నుండి విజయవాడకు భారీ సంఖ్యలో వాహనాలు వెళుతున్నాయి. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుంది. జాతీయ రహదారిపై పలు పాయింట్లు వద్ద పోలీసులు విధులను నిర్వహిస్తూ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలో జాతీయ రహదారి 65 విస్తరించి ఉంది. దీంతో మూడు జిల్లాల పరిధిలో పోలీసులు తమ వంతు బాధ్యతలను నిర్వర్తిస్తూ ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా చూస్తున్నారు. జాతీయ రహదారిపై ప్రస్తుతం బ్లాక్ స్పాట్లవద్ద పనులు కొనసాగుతున్నాయి. ఫ్లై ఓవర్లు, అండర్పాసులు, సర్వీస్ రోడ్ల పనులతో ప్రస్తుతము ట్రాఫిక్ స్తంభిస్తుంది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా ట్రాఫిక్ సమస్య మరింత జటిలం కానుంది. హైదరాబాదు నుండి విజయవాడకు వెళ్లే మార్గమధ్యలో చౌటుప్పల్, నకిరేకల్ వద్ద రెండు టోల్ గేట్లు ఉన్నాయి. పెద్ద ఎత్తున వాహనాలు టోల్ గేట్ల వద్ద నిలుస్తుండడంతో ట్రాఫిక్ క్లియర్ చేయడంలో పోలీసులు ఎంతగానో శ్రమిస్తున్నారు. జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లవద్ద పనులు జరుగుతున్న నేపథ్యంలో స్టాపర్లను ఏర్పాటు చేశారు. చౌటుప్పల్, చిట్యాలలో అండర్ పాసుల నిర్మాణం చేపడుతున్నారు. చౌటుప్పల్ లో డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. చిట్యాల లో కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. క్రాసింగ్ ల వద్ద స్టాపర్లను ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల స్పీడ్ బ్రేకర్లను కూడా నిర్మించారు. నల్లగొండ జిల్లా లోని గుండ్రంపల్లి, వెలిమినేడు, పిట్టంపల్లి, పెద్ద కాపర్తి, వట్టిమర్తి తదితరచోట్ల బ్లాక్ స్పాట్లు ఉన్నాయి. అక్కడ స్టాపర్లను ఏర్పాటు చేశారు. పోలీసులు నిరంతరము పర్యవేక్షిస్తున్నారు. అంతేకాకుండా నార్కెట్పల్లి మండలం వారి జాల వేణుగోపాల స్వామి దేవాలయ సమీపంలో, ఏపీ లింగోటం వద్ద బ్లాక్ స్పాట్లను గుర్తించి రాత్రివేళలో లైటింగ్ ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నకిరేకల్ పట్టణం లోకి వచ్చి వెళ్లే కూడళ్ళలో ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారు. కేతేపల్లి మండలంలోని కొర్లపాడు, ఇనుపాముల, చీకటి గూడెం జంక్షన్ లను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి పనులు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల నుండి జనగాం క్రాస్ రోడ్డు వరకు, అదేవిధంగా దురాజ్పల్లి, ఆకు పాముల, ముకుందాపురం, కొమరబండ క్రాస్ రోడ్డు, కట్ట కొమ్ముగూడెం, రామాపురం క్రాస్ రోడ్ల వద్ద సర్వీస్ రోడ్లు జంక్షన్ నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులు ప్రగతిలో ఉన్నాయి. కోదాడ మండలం కొమరబండ నుంచి తెలంగాణ రాష్ట్ర సరిహద్దు రామాపురం క్రాస్ రోడ్ వరకు కొమరబండ జంక్షన్, కట్ట కొమ్ముగూడెం, శ్రీరంగాపురం, దుర్గాపురం, చిమిర్యాల, నల్లబండగూడెం, రామాపురం వరకు ఏడు క్రాసింగ్ లు ఉన్నాయి. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల నుండి జనగాం క్రాస్ రోడ్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సూర్యాపేట పట్టణం నుండి జనగాం వెళ్లే వాహనాలు పిల్లలమర్రి స్టేజి వద్ద నుంచి యూటర్న్ తీసుకొని జనగాం క్రాస్ రోడ్డు గుండా వెళ్తున్నాయి. జనగాం వైపు నుండి సూర్యాపేటకు వచ్చే వాహనాలు అంజనపురి కాలనీ నుంచి సూర్యాపేట పట్టణంలోకి వస్తున్నాయి. ఈ క్రమంలో జనగాం క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. కోదాడ మండల శివారులో పాలేరు వాగుపై తెగిన వంతెనను తాత్కాలికంగా మరమ్మతులు జరిపించారు. రద్దీని నియంత్రించేందుకు పాత వంతెన పైనుండి వాహనాలను అనుమతిస్తున్నారు.

# భువనగిరిలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి..)

చేరుకొని అల్లరిమూకలని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ ^ు తరలించారు. దాడికి నిరసనగా బిఆర్ఎస్ నాయకులు పట్టణ కేంద్రంలోని రైతు బజార్ ముందు ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ధర్నా చేశారు.కార్యాలయం పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పట్టణంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని తీవ్ర ఉద్రిక్తమైన సంఘటనలు చోటుచేసుకోవడంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి:మాజీఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**

పట్టణ కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంపై దాడి చేసి కార్యాలయంలోని ఫర్నిచర్ ని ధ్వంసం చేసిన కాంగ్రెస్ శ్రేణులను కఠినంగా శిక్షించాలని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి భువనగిరి ఎమ్మెల్యే కొమ్మ అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాన్ని దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది ముఖ్యమంత్రి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. డిసిపి స్థాయిలో రివ్యూ నిర్వహించుకుని శాంతి భద్రతలను కాపాడాలని పోలీసులను కోరారు. దాడులు ఇలానే కొనసాగితే చూస్తూ ఊరుకునేది లేదని, దాడికి ప్రతి దాడులు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ కన్వీనర్ కొలుపుల అమరేందర్, అటెంత పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏవి కిరణ్ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రేకుల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం: ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

**తిరుమలగిరిసాగర్ ప్రభాతవార్త జనవరి 11:**
మండల పరిధిలోని బట్టు వెంకన్న బావి తండా సపావత్ తండాలో సంక్రాంతి పండగ సందర్భంగా గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో మెరావత్ ముని నాయక్ (ఆస్ట్రేలియా) నిర్వహణలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి విచ్చేసి క్రికెట్ పోటీలను రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమైన సమాజాం క్రీడా మైదానం నుండే ప్రారంభం అవుతుందన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయన క్రికెట్ ఆడి యువకులను ఉత్సాహ పరిచారు బట్టు వెంకన్న బావి తండా చింతలపాలెం జట్ల ఫ్రెండ్లీ మ్యాచ్కు ఆయన టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్,మాజీ మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు బి.వి రమణ రాజు,సీనియర్ నాయకులు తెరా రాఘవ రెడ్డి,బి.ఆర్.యస్ పార్టీ నాయకులు జటావత్ శ్రావణ్ కుమార్ నాయక్, ప్రకాష్ నాయక్,గర్నెనెట్



తండ మాజీ ఉప సర్పంచ్ కిషోర్ నాయక్,బి.ఆర్.యాదవ్.వి రాష్ట్ర కార్య దర్శి చల్లా కోటేష్ యాదవ్,యం.సి.కె.ఆర్ యువసేన నాయకులు గడ్డమీది నాగార్జున, బంటు వెంకన్న బావి తండా బిఆర్ఎస్ పార్టీ నాయ కులు ఎన్.వెంకట్రావు, జటవత్ మేఘు నాయక్,లాల్ సింగ్, జామ్లు, రవి,రంగా, సంతోష్, లచ్చిరాం, మరియు సపావత్ తండా నాయకులు యస్. చందు నాయక్, మంగ్యా,కె.బాలూ, దాసర్, పంతు, నాగా, స్వామి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లి నైపుణ్యమే కాదు రాజకీయ చైతన్యం పెంచుకోవాలి:

**ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి**



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 11:** మహిళలు రంగవల్లి, వంటింటి లకే పరిమిత కాకుండా రాజకీయ చైతన్యం కూడా పెంపొందించుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. హాలియాలో పదో వార్డులో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు పాలకులు మహిళల పట్ల చిన్నచూపే చూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. నేటి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు రాజకీయంగా ఆర్థికంగా సగభాగం అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందని మద్యానికి బానిసైన కుటుంబాలు ఇంటి పెద్దను కోల్పోయి వీధిన పడుతున్నారని తక్షణమే బెల్ట్ షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు పోలె బోయిన వరలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనమ్మ, రేవెల్లి వెంకటేశ్వర్లు, పొదిల వెంకన్న, జటావత్ రవినాయక్, ప్రైస్ దాతలు బందిలి సైదులు, సంతోష్, పుష్పలత, జిల్లా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అష్టాక్షరి సహిత సుదర్శన నరసింహ హోమం

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 11:** హాలియా పట్టణంలోని సాయి ప్రతాప్ నగర్ కాలనీలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత 27 రోజులుగా నిర్వహిస్తున్న అష్టాక్షర సైదా సుదర్శన నరసింహ హోమం శనివారం మహా పూర్ణాహుతి తో ముగిసింది. లోక కళ్యాణార్థం నిత్య హోమం నిర్వహించినట్టు స్థానా చార్యులు గోవర్ధన రాఘవాచార్యులు తెలిపారు. అనంతరం ధనుర్మాస ఉత్సవంలో భాగంగా కూడారై ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో నలు మూలల నుంచి భక్తులు విచ్చేసి మొక్కులు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన



కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, పీత వెంకటేశ్వరరాజు, పద్మజా దంపతులు, కంచర్ల గురువారెడ్డి, మనది రవీందర్, దేవరకొండ సైదులు, అరుణ, మహాలక్ష్మి, స్వాతి, సరిత, జ్యోతి, శేషు కుమారి, శ్రీ చరణాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వలిగొండ జనవరి 11 ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండలం లోని అక్కంపల్లి స్టేజి వద్ద చోటు చేసుకుంది. వివరాలు అక్కంపల్లి గ్రామా నికి చెందిన నారి మల్ల య్య (60) ఇంటి నుండి పొలం వద్దకు అని తన మోపెడు వాహనంపై



వెళ్లిన రెండు నిమిషాలలోనే ప్రమాదానికి గురి మృతి చెందాడు. భువనగిరి చిట్యాల ప్రధాన రహదారి అక్కంపల్లి స్టేజి వద్ద రోడ్డు దాటు తుండగా భువనగిరి నుండి వలిగొండ వైపు వస్తున్న కారు అతి వేగంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ తన సిబ్బందితో చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

### ఉరి వేసుకొని వ్యక్తి మృతి

**మద్దిరాల/జనవరి11:ప్రభాతవార్త :**
ఉరి ఏసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మద్దిరాల గ్రామంలో చోటుసేకున్నది గ్రామస్తులు కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లు వెంకట్ రెడ్డి తండ్రి సత్తిరెడ్డి, వయసు: 43 సం,,లు, అనునతను జేసిబి ఆపరేటర్ గా పని చేస్తూ సుమారు 10 సం,,ల నుండి మద్యం తాగుడుకు



అలవాటు పడి, గత కొద్ది రోజుల నుండి కామెర్లు అయ్యి అనారోగ్యంతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది, తేదీ 03.01.2025 న సాయంత్రం తరువాత తన ఇంటి వద్ద ఎవరు లేనిది చూసి తన ఇంటి పక్కన గల బోలగాని మల్లయ్య వదావుబడిన పశువుల కొట్టం లోని దూలానికి చీర తో ఉరి వేసుకొనిచనిపోయినాడు.అతనికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.మృతిని బార్య ఎల్లు అనిత ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరన్న కేసు నమోదు చేసి, పోస్ట్ మార్టం చేయించి మృత దేహంను అతని బందువులకు అప్పగించనట్లు తెలిపారు

## నీటి విడుదల కొనసాగింపు చేయాలని వినతి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 11:**



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రాజవరం, పేరూరు, సూరేపల్లి మేజర్ల కింద ముమ్మరంగా వరి నాట్లు కొనసాగుతున్నాయని నీటి విడుదల కొనసాగించాలని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి శనివారం సాగర్ కు విచ్చేసిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డిల దృష్టికి తీసుకురాగా వారి సూచన మేరకు డ్యామ్ ఎస్ ఈ కి వినతిపత్రం సమర్పించారు. వినతిలో షెడ్యూల్ ప్రకారం ఈ నెల 12 నుంచి 18 వరకు వారబందిలో భాగంగా నీటి విడుదల నిలుపుదల ఉందని అయితే ఆయా మేజర్ల పరిధిలో ముమ్మరంగా వరి నాట్లు కొనసాగు తున్నందున నీటి విడుదల నిలిపివేసినట్లయితే రైతులు ఇబ్బందులు ఎదుర్కొని నాట్లు ఆలస్యం అయ్యే అవకాశం ఉందని రైతు శ్రేయస్సు దృష్ట్యా మొదటి సారి వారబంది లేకుండా చేయాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు వారి వెంట వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, నాయకులు గౌని రాజా రమేష్ యాదవ్, కోట నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**గరిడేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పొను గోడు గ్రామంలో 9వ వార్డులో సీసీ రోడ్డు పనులను శుక్రవారం మాది ఎంపీపీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం ఆశా రమేష్ ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో ఎన్ ఆర్ జి ఎస్ నుంచి విడుదలైన నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో పొనుగోడు గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు నేలవట్ల వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ఇంచార్జ్ బత్తిని రాంబాబు గౌడ్, మచ్చ హుస్సేన్, వనపర్తి గురవయ్య,చామకూరి గురుస్వామి, మచ్చ లింగస్వామి, మంగ ప్రభాకర్, నందిపాటి రాజేష్, దాసరి శ్రీను, అందే వెంకటేశ్వర్లు, అందే సత్యం, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that Gundlapally Srinivasulu, S/o Venkaiah, Aged about 42 Years, Occ: Business, R/o H.No. 6-135/2/3, Sriram nagar, Manjunath Road No. 3, Pasumamula village, Abdullapurment, RR District, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Himayat Nagar Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Gift Deed Doct.No. 2455/2024 dated 10-07-2024, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of her claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Gundlapally Srinivasulu, S/o Venkaiah, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice. **SCHEDULE OF THE PROPERTY**: All that the House bearing No. 6-28, with 722 Sq.Yds or its equivalent to 603-68 Sq.Mts, in the plot comprising 350.0 SFt., constructed with RCC structure, situated at Vallala village, Shouligouraram Mandal, Nalgonda district, Telangana, and Bounded as Follows:-North:House of Gundlapally Shambaiah, S/o Veeraiah,South:Plot of Gundlapally Yallaiah, S/o Iddaiah and House of Gundlapally Shambaiah, S/o Mangaiah East:House of Gundlapally Venkaiah, S/o Mangaiah and 20'0 Lane passage,West: 18'0 Passage

**For NomosVistas, The Lawyers,**
**Govardhan Venu,Advocate & CEO**
Shiva Shakti, H.No.8-2-684/3, Plot No.80, Near GHMC Ward Office, Banjara Green Colony, Ministers Colony, Road No.12, Banjara Hills, Hyderabad-500034, Mob:- +91-9849091266

**PUBLIC NOTICE**

The general public are hereby informed thatSri Kethavath Devadas, S/o Lalsingh,Aged about 24 Years, Occ:Agricultrue, R/o H.No. 5-87, Dharmarekya Tanda village Pervala, Neredugommu Mandal, Nalgonda District, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Himayat Nagar Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Gift Deed Doct.No. 5655/2024 dated 08-07-2024, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of her claim within (7) days from today, failing which the loan amount will be sanctioned toSri Kethavath Devadas, S/o Lalsingh,and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice. **SCHEDULE OF THE PROPERTY**:All that the House bearing No. 5-87, constructed with 1718-37 Sft., in the plot comprising190-93 Sq.Yds or its equivalent to 159.64 Sq.Mtrs., situated at Dharmarekya Tanda village Pervala, Neredugommu Mandal, Nalgonda District, Telangana State,and Bounded as Follows:-North:Internal Road,South:House of Kethavath Mothilal, East:House of Kethavath Ramesh, West: House of Kethavath Bikya

**For NomosVistas, The Lawyers,**
**Govardhan Venu,Advocate & CEO**
Shiva Shakti, H.No.8-2-684/3, Plot No.80, Near GHMC Ward Office, Banjara Green Colony, Ministers Colony, Road No.12, Banjara Hills, Hyderabad-500034, Mob:- +91-9849091266

**PUBLIC NOTICE**

The general public are hereby informed that Sri Burkala Yadagiri, S/o Burkala Ayyanna, Aged about 36 Years, Occ: Agricultrue, R/o H.No. 3-152, Nermata village Chandur Mandal, Nalgonda District, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Himayat Nagar Branch, Hyderabad, for depositing his title deeds vide Registered Sale Deed Doct.No. 4118/2020 dated 21-08-2020, by way of equitable mortgage in respect of schedule property for securing his future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of her claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to Sri Burkala Yadagiri, S/o Burkala Ayyanna, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice. **SCHEDULE OF THE PROPERTY:** All that the Open House Plot bearing No.19, in Sy.Nos. 158/5, 159/2, 160/2, 158/3, 159/1, 160/1, 158, 159 & 160. comprising total area 159.0 Sq.Yds or its equivalent to 132.93 SQ.Mtrs., situated at Nermata village Chandur Mandal, Nalgonda District, Telangana State,,and Bounded as Follows:-North:Plot No. 20,South: Plot No.18,East: 20'0 Wide Road,West:Plot No. 22

**For NomosVistas, The Lawyers,**
**Govardhan Venu,Advocate & CEO**
Shiva Shakti, H.No.8-2-684/3, Plot No.80, Near GHMC Ward Office, Banjara Green Colony, Ministers Colony, Road No.12, Banjara Hills, Hyderabad-500034, Mob:- +91-9849091266

# సనా ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ గ్రేడ్ పై ఎమ్మెల్యే అభినందన

*కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త:*

స్థానిక సన ఇంజనీరింగ్ కళాశాలకు నాట్ గ్రేడ్ లభించడంపై స్థానిక శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు కళాశాలలో శుక్రవారం రాత్రి జరిగిన సంక్రాంతి సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు ఉన్నతస్థాయి ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్న కళాశాలకు నాక్ గ్రేడ్ లభించడం హరిశనీయమన్నారు విద్యార్థులు కళాశాల కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు సంక్రాంతి సంబురాల లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల లో దాదాపు 100 మంది విద్యార్థినులు వేసిన ముగ్గులను పరిశీలించారు. అలాగే భోగి మంటలు పెట్టి, గంగిరెద్దు ఆడిన ఆటను వీక్షించారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అంద జేశారు. అనంతరం సావిత్రి భాయి ఫూలే, షేక్ ఫాతిమా జయంతి వేడుకలకు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, టిపిసిసి డెలిగేట్ సి.హెచ్.లక్ష్మినారాయణ రెడ్డి, జిల్లా



గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు , వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. ఎస్. నాగప్రసాద్, హెచ్. ఓ. డి.లు,బి.నాగేందర్, యం. సురేష్, యం. డి. జానీ పాషా, ఎస్.కె. రఫీయసుల్తానా, బి. జ్యోతిర్మయి, సూపర్వైజర్ ఇమ్రాన్ ,అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

### కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు




**కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో సైతం రాణించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పేర్కొన్నారు శనివారం స్థానిక తేజ టాలెంట్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ఆయన టీపీసీసీ డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల రమేష్ లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుధ్యాన్ని కలిగిస్తాయన్నారు క్రీడలలో నైపుణ్యత పెంచుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందవచ్చు అన్నారు. కోదాడ ప్రాంతం నుంచి ఎంతోమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయి లో రాణిస్తున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో వారిని ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీలను కోదాడలో నిర్వహిస్తున్నందుకు జాతీయస్థాయి క్రీడాకారిణి, పోటీల నిర్వాహకులు పాలడుగు ఖ్యాతిని అభినందించారు. అనంతరం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి మొదటిరోజు మొత్తం 120 మంది హాజరయ్యారని జూనియర్ సీనియర్ క్యాటగిరిలో మెన్ అండ్ ఉమెన్ కు అదేవిధంగా యూత్ విభాగంలో బాయ్స్, గర్ల్స్ కు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొని మొదటిరోజు పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్ జానీ, మేకల వెంకట్రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెయిట్ లిఫ్టింగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లారావు, జానకి రామయ్య, హనుమంత రాజు, శివ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, శివ గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రద్దీగా మారిన జాతీయ రహదారి

*మునగాల జనవరి 11 ప్రభాతవార్త*

రహదారి రద్దీగా మారిన సంఘటన మునగాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు ఆంధ్ర వెళ్లే వాహనాల రద్దీతో జాతీయ రహదారి65పై శనివారం నుండి తీవ్రమైన రద్దీ ఏర్పడింది, ప్రధానంగా హైదరాబాదు విజయవాడ మీదుగా ఆంధ్రాకు వేల సంఖ్యలో కార్లు జాతీయ రహదారిపై తరలి వెళ్లడంతో చిన్న వద్ద కూడా దాటే పరిస్థితి లేకుండా పోయింది .మండల పరిధిలోని మాధవరం గ్రామం నుండి ఆకు పాముల గ్రామం వరకు మండల పరిధిలోని జాతీయ రహదారిపై వాహనాల వేగంగా దూసుకెళ్తుండగా స్థానికులు జాతీయ రహదారిపై ప్రయాణం చేయాలంటే జంకుతున్న పరిస్థితి నెలకొంది. ఈనెల 13 14 15 తేదీలలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో మరొక 5 రోజులపాటు జాతీయ రహదారిపై ఈ రద్దీ



తీవ్రంగా ఉండే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. కావున జాతీయ రహదారికి అనుకుని ఉన్న గ్రామాల ప్రజలు సురక్షితంగా రోడ్డుపై ప్రయాణాలు సాగించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు జంక్షన్ ల వద్ద ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారు. ఈ ట్రాఫిక్ వారం రోజులు పాటు వచ్చి పోయే వాహనాలతో జోరుగా సాగుతుందని ప్రజలు అప్రమత్తతో వాహనాలు నడపాలన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు

### గ్రంథాలయ కమిటీ చైర్మన్ వంగవీటి రామారావు




**మునగాల జనవరి 11 ప్రభాతవార్త** గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం మండల పరిది .లోని ముకుందాపురం గ్రామంలో పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైవిరెడ్డి విజ్ఞాన లైబ్రరీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి స్వాతంత్ర పూర్వం నుండి నేటి వరకు కూడా గ్రంధా లయాలకు సమాజంలో విశిష్టమైన స్థానం ఉన్నదని ఎంతోమంది మేధావుల్ని తయారుచేసిన పుస్తక భాండాగారంగా గ్రంథా లయాలు నిలిచాయని అన్నారు .అంతటి విశిష్టత కలిగిన గ్రంథా లయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు .ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఫౌండేషన్ సెక్రెటరీ ఇమ్మడి సతీష్, ప్రముఖ విద్యావేత్త రాయపూడి చిన్ని, గంధం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధులను ఆదుకోవాలి



**మునగాల జనవరి 11 ప్రభాతవార్త** అనాధ వృద్ధులను ఆదుకోవాలని సామాజిక కార్యకర్త వేమూరి. సత్యనారాయణ కోరారు. మండల పరిధిలోని ముకుందా పురంలో ని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అభిజ్ఞాన్ మోహన్ కృష్ణ ద్వితీయ పుట్టిన రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అనాధలకు మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు . ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## కోదాడ వార్త



# గ్రామసభలు నిర్వహించాలి

**నడిగూడెం, జనవరి 11, ప్రభాతవార్త** భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12,000 రూపాయలు ఇస్తామని ప్రభుత్వము ప్రకటించిన నేపథ్యంలో గ్రామ సభలు నిర్వహించి లబ్ధి దారులను ఎంపిక చేయాలని సిపిఎం నాయకులు ఏనుగుల వీరాంజ నేయులు కోరారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అన్నారు. అర్హులను ఎంపిక చేయాలని కోరారు. అధికారులు షెడ్యూల్ నిర్ణయించి గ్రామసభలను ఏర్పాటు చేసి లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలన్నారు. సంవత్సర కాలంగా అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వమే నేటికీ అమల్లో వెనుక బడిందన్నారు. అర్హులైన వ్యవసాయ కార్మికులంతా ఎదురుచూస్తున్నందున వెంటనే 12 వేల రూపాయలు మంజూరు చేసి అందజేయాలని కోరారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నడిగూడెం, జనవరి 11, ప్రభాతవార్త** నేడు నడిగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగుతుందని ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ సైదయ్య తెలిపారు. 11 కెవి నడిగూడెం టౌన్ ఫీడర్ కు అడ్డుగా ఉన్న కంప చెట్లను తొలగించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వినియోగదారుల సహకరించాలని ఆయన కోరారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి

**నడిగూడెం, జనవరి 11, ప్రభాతవార్త** ఏళ్ల తరబడి తాత్కాలిక ప్రాతిపదికపై పనిచేస్తున్న ఆశా వర్కర్ల కు ఉద్యోగ భద్రత కల్పించాలని, సర్వీసు క్రమబద్ధీకరించాలని సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. చాలీచాలని వేతనాలతో ఆశ వర్కర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా నెలకు వేతనము 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ ము ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. ఆందోళన చేపట్టినప్పటికీ స్పందించ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల సమా వేశము గుర్తించి వేతనాలను పెంచడంతోపాటు సర్వీస్ క్రమబద్ధీకరించాలని వెంకన్న కోరారు.

# ఎమ్మెల్యే పర్యటన విజయవంతం సహకరించి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**అనంతగిరి జనవరి 11 ప్రభాతవార్త:** కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మండల పర్యటనను విజయవంతం చేసిన చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలను ప్రకటన ద్వారా తెలిపారు. అనంతగిరి మండలం ఏర్పడిన నాటి నుంచి ఇన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మండలంపై ప్రత్యేక శ్రద్ధను చూపి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందజేశాల చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులే దానికి నిదర్శమని ఆయన అన్నారు.

# భక్తిశ్రద్ధలతో కుడారై మహోత్సవం

**నడిగూడెం, జనవరి 11, ప్రభాతవార్త** ధనుర్మాసంలో భాగంగా మండలంలోని సిరిపురం, వేణుగోపాలపురం, రత్నవరం, శ్రీ కోదండ రామస్వామి దేవ స్థానంలో శనివారం కూడారై మహోత్సవం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. వరదాచార్యులు, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజలు చేపట్టారు. గోదాదేవి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. ధనుర్మాసంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# వీరోచిత పోరాటాన్ని భావితరాలకు చాటి చెప్పాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి జనవరి 11 ప్రభాతవార్త :*

స్వాతంత్ర పోరాటంలో వడ్డే ఓబన్న చేసిన వీరోచిత పోరాటాన్ని భావితరాలకు చాటి చెప్పాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలలో పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న 1840 సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన భూమి శిస్తు విధానం వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీశారు. ఈ ఉద్యమానికి ఓబన్న చిన్న , సన్నకారు



,మధ్యతరగతి రైతులను సంచార జాతుల వారితో సుమారు పదివేల మందిని కూడగట్టి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పేద రైతుల పక్షాన నిలబడి విరోచిత పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ జడ్పీ సీఈఓ శోభారాణి ,ఆర్ డి ఓ లు, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా అధికారులు బి.సి కుల నాయకులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా

*బీఆర్ఎస్ బీబీనగర్ జనవరి 11, ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అని బీబీనగర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ లు, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు భాష బోయిన బాల ప్రసాద్ మండిపడ్డారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, పరిస్థితి స్థానిక కాంగ్రెస్ నాయకులను ఉసిగొల్పి ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీల ఆఫీస్ పై దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రోజుకొక డ్రామా ఆడుతున్నారని అన్నారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు



దగ్గర పడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, నాయకులు మంచాల రవికుమార్, లక్ష్మి నారాయణ, జక్కి నగేష్, బత్తుల శ్రీనివాస్ గౌడ్, పచ్చిమట్ల వంశీ గౌడ్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని ఖండిస్తున్నాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

*భువనగిరి రూరల్ జనవరి 11 ప్రభాతవార్త:*

జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని సిపిఎం జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట ్లాడుతూ రాజకీయాల్లో విమర్శ,ప్రతి విమర్శ సహజమని ఆయా సందర్భాలలో పాలకులు చేస్తున్న పనులపైన విమర్శలు చేస్తుంటారని. తప్పు పదాలు మాట్లాడితే తప్పును ఎత్తి చూపేలా ఉండాలి కానీ దాడులు చేసి గాయపరిచేలా ఉండకూడదని సూచించారు. రాజ్యాంగంలోని హక్కులను అందరు గౌరవించాలని భౌతిక దాడులకు పూనుకోవడం



సమంజసం కాదని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సహనం, సమన్వయం కోల్పోతే ప్రజలకు దూరం అవుతుందని తెలియజేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా కార్యకర్తలు సమన్వయం పాటించాలని అన్నారు. జరిగిన ఘటన విషయములో పోలీసులు నిస్పక్ష పాతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు ఉన్నారు.

# వరంగల్ హైవే పై పెరిగిన రద్దీ

*బీబీనగర్ జనవరి 11, ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ వరంగల్ హైవే పై రద్దీ పెరగడంతో యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు టోల్ ప్లాజా వద్ద పెద్ద ఎత్తున వాహనాల రద్దీ ఎక్కువ కావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై రద్దీ అధికంగా ఉండడంతో ప్రత్యామ్నాయ మార్గాలైన భువనగిరి, సూర్యాపేట చిట్యాల నుండి ఆంధ్రప్రదేశ్ కు రాకపోకలు సాగించేందుకు అనువుగా ఉంటుందని భావించిన వాహనదారులు ఘట్కేసర్ నుండి భువనగిరి వైపు శనివారం రాకపోకలు సాగించారు. గూడూరు టోల్ ప్లాజా వద్ద రోజువారీగా ఆరు లైన్ ద్వారా వాహనాలు పంపుతుండగా శనివారం రెండు లైన్లు అదనంగా ఏర్పాటు చేసినట్లు టోల్ ప్లాజా మేనేజర్ సుధీర్ తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు రద్దీగా ఉండి మధ్యాహ్నం కాస్త తగ్గి సాయంత్రం తిరిగి వాహనాల రద్దీ అధికమైనది. వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా పోలీస్ సిబ్బంది తగిన చర్యలు తీసుకున్నారు.



# పండగకు ఊరెళ్లేవారు జాగ్రత్తలు పాటించండి

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 11, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణం తోపాటు మండలంలోని గ్రామాల్లో ప్రజలు సంక్రాంతి పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాలకు చుట్టాల ఇంటికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు,ఎస్ఐ ముత్తయ్యలు శనివారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ వేళ ఊరెళ్లే వారు తమ అడ్రస్, ఫోన్ నంబర్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఇచ్చి వెళ్లాలని తెలిపారు. ఇంటి తాళాలు పూలకుండీలు, షూ రాక్స్, డోర్ మ్యాట్స్ కింద పెట్టకుండా సమీప బంధువులకు కానీ, పోలీస్ స్టేషన్లో కానీ ఇచ్చి దొంగతనాలు జరగకుండా జాగ్రత్త పడాలని కోరారు ముఖ్యంగా ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను వెంట తీసుకొని వెళ్లాలని కోరారు. తమ సొంత వాహనాలు రోడ్డు బయట కాకుండా, ఇంటి ఆవరణలో పార్క్ చేసి వెళ్లాలని కోరారు. అంతేకాకుండా వాహనాల డిక్కీల్లో, ఇతర వాహనాలలో విలువైన వస్తువులు ఉంచొద్దని హెచ్చరించారు. పని మనుషులు ఉంటే రోజూ ఇంటి ముందు వాకిలి ఊడ్చమని చెప్పాలని తెలిపారు.ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరగకుండా జాగ్రత్త పడొచ్చు అన్నారు. ముఖ్యమైన వ్యాపారులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థిక లావాదేవీలు అధికంగా చేసేవారు ఇంటి ముందు సీసీ కెమెరాలను ఆన్ లైన్ లో ఎప్పటికప్పుడు చూసుకుంటూ జాగ్రత్త పడాలని ఏదైనా అనుమానం వస్తే పోలీస్ స్టేషన్ సిబ్బందికి తెలియజేయా లని కోరారు. డివిఆర్ కనపడ కుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకుంటే మంచిద న్నారు ఊరెళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో ఎట్టి పరిస్థితుల్లో తెలపవద్దని వారు కోరారు. ఇండ్ల సమీపంలో కొత్త వ్యక్తుల కదలిక లకు కనిపిస్తే 100 డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రతి ఒక్కరూ దొంగతనాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ విషయాన్ని స్థానికంగా మైకుల ద్వారా ప్రతి వీధిలో ప్రచారం చేశామని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా అందరినీ కోరారు.




# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*ఆత్మకూరు (ఎం) జనవరి 11 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన చేనేత కార్మికుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024 2025 సంవత్సరంలో 168 కోట్లతో చేనేత అభయ హస్తం పథకం అమలుకు నిర్ణయం తీసుకోవడం పట్ల మండలంలోని చేనేత కుటుంబాలు సంబరాలు తెలుపుతు రేవంత్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలభిషేకాలు చేశారు. మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన చేనేత కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం పాలభిషేకం చేశారు. చేనేత అభయ హస్తం పథకంలో భాగంగా నేతన్న పొదుపు నిధికి రూ.115కోట్లు, నేతన్న భద్రతకు రూ.9కోట్లు, నేతన్న భరోసాకు రూ.44కోట్లను ప్రభుత్వం కేటాయించిందని చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్న పొదుపు పథకంల సొసైటీల్లోని చేనేత కార్మికులు తమ వేతనం నుంచి ప్రతి నెల 8 శాతం పొదుపు చేస్తే ప్రభుత్వం రెట్టింపుగా 16 శాతం వాటా జమ చేస్తుందన్ని, ఈ పథకంతో 38 వేల మంది కార్మికులు ప్రయోజనం పొందుతారన్నారు. మరమగ్గాల కార్మికులు 8 శాతం జమ చేస్తే ప్రభుత్వం 8 శాతం జమ చేస్తుందన్ని , దీని ద్వారా 15 వేల మరమగ్గాల కార్మికులు లబ్ధి పొందుతారు. అలాగే నేతన్న భద్రత కింద ఏ కారణంతోనైన మరణించే కార్మికులకు రూ.5 లక్షల బీమా అందిస్తారు. నేతన్న భరోసా కింద కార్మికులు ఉత్పత్తి చేసే వస్త్రాల పరిమాణానికి అనుగుణంగా ఒక్కో చేనేత కార్మికుడికి ఒక సంవత్సరం రూ.18వేలు ,అనుబంధ కార్మికునికి రూ. 6వేలు మంజూరు చేస్తార న్నారు.ఈ కార్యక్రమంలో మూశం సత్యనారా యణ,మూశం శ్రీనివాస్, మూశం చంద్రమోళి,ఎలగందుల సిద్దయ్య. గుండు సత్తయ్య, కూరపాటి బిక్షపతి,ఎలగందుల లక్ష్మి,మూశం వెంకటయ్య,స్వామి, సత్యం,ఆనంద్,అరుణ్ కుమార్, ఏలూరు సత్తమ్మ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

## కసగోని భాస్కర్ గౌడ్

*బీబీనగర్ జనవరి 11, ప్రభాతవార్త:*



మండలంలోని అన్నం పట్ల గ్రామంలో దివంగత కసగోని లక్ష్మమ్మ సుదర్శన్ గౌడ్ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన అన్నంపట్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను కసగోని భాస్కర్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు. ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 12,000, ద్వితీయ బహుమతిగా 7000 రూపాయలతో పాటు విజేతలకు కప్ లు అందజేయనున్నట్లు తెలిపారు. క్రికెట్ క్రీడల్లో పాల్గొంటున్న యువకులు స్నేహపూర్వకంగా క్రీడలు ఆడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమన్ శివుడు,బొక్క నరేందర్, కస గోని రాజు,కందడి శ్రీధర్, పర్వతం రంజిత్, రావుల కిరణ్, కస గోని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వారోత్సవాలు

**మునుగోడు,జనవరి11,ప్రభాతవార్త:**

చదువులతల్లి,సంఘ సంస్కర్త,తొలి మహిళా ఉపాద్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వారోత్సవ వేడుకలలో భాగంగా టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కమిటీ సహకారంతో మునుగోడు మండలంలోని అన్ని పాఠశాలల్లో పని చేస్తున్న మహిళా ఉపాద్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా శనివారం మునుగోడులోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో ఉన్న 22 మంది మహిళా ఉపాద్యాయులను ,బోడంగిపర్తి బాలుర పాఠశాలలోని మహిళా ఉపాద్యాయులను సన్మానించారు.కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చాలా సంవత్సరాల పోరాటం తరువాత టిఎస్ యుటిఎఫ్ ప్రాతినిధ్యంతో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా మహిళా దినోత్సవంగా జరుపుకోవడం మహిళలకు ఇచ్చే గొప్ప గౌరవమన్నారు. నేటి మహిళాలోకం ఆమెకు ఎంతగానో రుణపడి ఉందని, ఆధునిక విద్యద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉధ్యమకారిణి అని,బాలిక విద్యను ఎంతోగానో ప్రోత్సహించారన్నారు.నేటి బాలికలు ఆమెను ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే నాటి శ్రమ ఫలితంగానే నేడు మహిళాలోకం అన్ని



రంగాల్లో ముందున్నారన్నారు.జిల్లా కార్యదర్శి గేర నరసింహ మాట్లాడుతూ ఆనాటి సమాజంపై ఎన్నో ఉధ్యమాలు నడిపి అందరికీ ఆదర్శంగా నిలిచిందని, నేటి మహిళా ఉపాద్యాయులు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమదైనపాత్ర పోషించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని రాష్ట్ర మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపల్స్ సంద్యారాణి,రామకృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి పెరిక నరసింహ,పూర్వ ఆడిట్ కమిటీ జిల్లా బాధ్యులు గోరంట్ల సుధాకర్,మండల కార్యదర్శి కల్లూరి స్వామి,మహిళా ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో 55 లక్షల అల్ఫాజోలం పట్టివేత

### పౌల్ట్రీ ముసుగులో మత్తు పదార్థాల దందా..

**-అల్ఫా జోలం అక్రమ రవాణ కేసులో ఇద్దరి నిందితుల అరెస్ట్:**

**-వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ ఎక్సైజ్ మహేశ్వర్‌రెడ్డి**

**మిర్యాలగూడ, జనవరి ll ప్రభాతవార్త** మిర్యాలగూడ పట్టణంలోని అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై శుక్రవారం రాత్రి ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రూ.55లక్షల విలువగల 5.35 కిలోల అల్ఫాజోలం మత్తు పదార్థాలను పట్టుకున్నారు. గుట్టుగా సరఫరా చేస్తున్న ముఠాను పట్టు కున్నారు. తెలంగాణ ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డి అదేశాల మేరకు ఎస్‌టిఎఫ్ టీమ్ ఎక్సైజ్ సూప రింటెండెంట్ అంజిరెడ్డి, సిఐ నాగరాజులు మిర్యాలగూడలోని అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై నిఘా సమాచారం మేరకు వాహనాల తనిఖీ చేస్తుండగా భారీగా అల్ఫాజోలం పట్టు కున్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా దర్శి తాలూకా కేంద్రం నుండి తెలంగాణకు కారులో రవాణ చేస్తున్న అల్ట్రాజోలం మత్తు పదార్థాన్ని పకడ్బందీగా సమాచారం తో మిర్యాలగూడలో పట్టుకున్నట్లు తెలిపారు. దర్శి తాలూకాలోని ఉమామహేశ్వరం ప్రాంతానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి కెమికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని పౌల్ట్రీ వ్యాపారం ముసుగులో ఈ దందా సాగిస్తున్నట్లు తెలిసిందన్నారు. దీంతో విచారణ నిమిత్తం ఉమామహేశ్వరంలో ఉన్న పౌల్ట్రీ వద్ద పరిశీలించగా భారీగా అల్ఫాజోలం గుర్తించి పట్టుకున్నట్లు



తెలిపారు. అల్ఫాజోలంతో పాటు తయారీకి వినియోగించే ముడి సరుకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. దీని విలువ మార్కెట్‌లో సుమారు రూ.55 లక్షలు ఉంటుందన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఉపాధి నిమిత్తం హైద్రాబాద్‌లో ఉంటూ గత కొన్నేళ్లుగా ఈ వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉమా మహేశ్వరం కేంద్రంగా అంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహా రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నా రన్నారు. నిందితుడు రాజశేఖర్‌రెడ్డితో పాటు మరొకరిని అందుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన నిందితుల వజ్రాల రాజశేఖర్‌రెడ్డి, వంటేరు కృష్ణచైతన్యలను శనివారం రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ దాడుల్లో మిర్యాలగూడ ఎక్సైజ్ ఎస్‌ఐలు రాఘవేంద్ర, వై.లావణ్య, ఎస్‌కె.ఫర్వీన్, సిబ్బంది బండారు నరేష్‌కుమార్, వట్టె శ్రీనివాస్‌రెడ్డి, పెరుగు రమణ తదితరులున్నారు.

## ఘనంగా కుడారై పాయస నివేదన

**హుజూర్ నగర్ రూరల్,జనవరి11,ప్రభాతవార్త:**



ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని వరాహ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో కుడారై మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ప్రాతఃకాల పూజలు,విశేష అర్చనల అనంతరం భక్తులు సమర్పించిన ఇత్తడి,స్టీల్ పాత్రలలో పాయసం నింపారు. స్వామి వారి సన్నిధిన ఉంచిన తర్వాత భక్తులకు కుడారై ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.108 ఇత్తడి గిన్నెలను పొనుగోటి శరత్ నివేదిత దంపతులు 60 స్టీల్ గిన్నెలను మాడుగుల కనకయ్య పద్మా దంపతులు కుడారై కోసం అందజేశారు.కార్యక్రమం లో ఆలయ చైర్మెన్ యరగాని గురవయ్యగౌడ్ ,ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్ ,మేరిగ కవిత,వేముల నరసింహారావు,కోలకృష్ణ ప్రసాద్,పెనుబెల్లి హనుమంతరావు, ఈఓ మంత్రిప్రగడ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు, బెల్లంకొండ శ్రీనివాస్, యరగాని గోపాలం, యరగాని రామస్వామి గౌడ్, యరగాని పూర్ణ, లింగయ్య, ఉపేందర్ రావు, శ్రీనివాసరావు, ముడుంబై లక్ష్మి, అనసూర్యమ్మ, పుష్ప, విజయలక్ష్మి, సంధ్యారాణి,నాగమణి, పద్మ, విజయ, సరిత, రుక్మిణి, సక్కుబాయమ్మ, యలమంచమ్మ,ఆలయ సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుంటుంబానికి ఆర్థిక సహాయం

**ఆత్మకూరు (ఎం) జనవరి 11 ప్రభాతవార్త:**



మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కొత్తపల్లి అబ బ్బయ్య,మాజీ సర్పంచ్ కొమిరిశెట్టి శంకరయ్య అనారోగ్యంతో బాధ పడుతు శనివారం మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇద్దరికీ ఐదు రూ.5,000 వేలు రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గ్రామ శాఖ కాలే మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశరాములు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, మాజీ సర్పంచ్ కుసుమని హరిచంద్ర, కుసుమణి సత్యనారాయణ, ఆలంశెట్టి పరశురాములు,లక్కర్సు సత్యనారాయణ,వార్డ్ మెంబర్స్ వడ్డెబోయిన సుధాకర్, గజ్జెల్లి పరుశురాములు, ,టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, కొత్తపెల్లి సత్తయ్య, కొత్తపెల్లి యాదగిరి, గజ్జెల్లి యాదగిరి ,అల్లంశెట్టి వెంకటేష్ కొత్తపెల్లి మల్లయ్య, అఖిలపక్ష నాయకులు కాలే వెంకటేష్, సుంకరి రామచంద్రు,బిస్ రాములు, ఆలంశెట్టి యాదగిరి, ముత్తినేని మల్లయ్య, లక్కర్సు శంకరయ్య, ఆకుల నరేష్, నరసయ్య , ఇందూరి యాదగిరి, కొత్తపెల్లి వెంకటేష్, కొత్తపెల్లి సాయికుమార్, పందుల శీను, బోడపట్ల మోహన్ రెడ్డి, జంపాల మచ్చ గిరి,తదితరులు పాల్గొన్నారు




## కార్యకర్తల కుటుంబాలకు పార్టీ బీమా భరోసా...

### ...మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



**మర్రిగూడ,జనవరిll,ప్రభాతవార్త:** టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ప్రమాదబీమా భరోసాగా ఉంటుందని మాజి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త వల్లపు కొండల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా,అతనికి మంజూరైన 2లక్షల రూపాయల ప్రమాదబీమా చెక్కును శనివారం హైద్రాబాద్‌లోని తన నివాసంలో కొండల్ భార్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటి మాజి చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల మాజి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, జిల్లా నాయకులు రామిడి వెంకటరమణారెడ్డి,చెరుకు లింగంగౌడ్, ఊరిపక్క నగేష్,అయిలి లక్ష్మి నరసింహ,మాజి సర్పంచులు కుంభం మాధవరెడ్డి, వల్లపు పర్వతాలు,గ్రామశాఖ అధ్యక్షుడు వల్లపు సైదులుయాదవ్,నాయకులు రామిడి మహిపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

## నేడు మాజి జెడ్పీటిసి సురేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మర్రిగూడ,జనవరి11,ప్రభాతవార్త:**



నేడు మర్రిగూడ మండల మాజి జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి జన్మదినోత్సవం మండలం లోని ఖుదాబక్షుపల్లి గ్రామంలో ఆయన స్వగృహంలో జరుపుకోనున్నారు.ఈ వేడుకలకు అందరూ ఆహ్వానితులేనని మండల కాంగ్రెస్ నాయకులు పందుల పాండుగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రలో విద్యార్థులు

**నాంపల్లి,జనవరి11,ప్రభాతవార్త:**



మండలంలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు విజ్ఞాన,విహార యాత్రలో భాగంగా హైద్రాబాద్‌లోని విజ్ఞాన,విహార,పర్యాటక ప్రదేశాలను సందర్శించారు.తెలంగాణ రాష్ట్ర సచివాలయం,జువలాజికల్ పార్క్,దుర్గం చెరువు, బుద్ధ విగ్రహం ,అమలవీరుల స్థూపం,చార్మినార్,సాలార్జంగ్ మ్యూజియం తదితర ప్రదేశాలను విద్యార్థులకు చూపించి ,అక్కడి విశేషాలను వివరించినట్లు ప్రధానోపాద్యాయులు చందా రాజశేఖరం తెలిపారు..విద్యార్థులకు చదువుతోపాటు,విజ్ఞానం,పలు పర్యాటక ప్రదేశాలపై అవగాహన,అక్కడి స్థితిగతులు,జీవన విధానం తెలుసుకోవడానికి ఈ విహార యాత్రలు తోడ్పడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు చందా రాజశేఖరం, ఉపాద్యాయులు యాదయ్య, రమణ, ఇమామ్, జ్యోతి, శ్రీహరి, మహేష్, ఉజ్వల, శ్రవణ్,శిరీష,రవి,విద్యార్థులు పాల్గొన్నారు.

# నా శక్తి మేరకు ఈ నియోజక వర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి ॥** శనివారం నాడు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు సంబంధించిన 195 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధ్ధి(ఖ్ద) కింద మంజూరైన 68 లక్షల ఇరవై ఆరువేల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం వీరేశం మాట్లాడుతూ మొత్తం నియోజకవర్గంలో ఈ దఫా 19 చెక్కులు మంజూరు అయినవి తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత అన్ని విధాలుగా అభివృద్ధి చేసే కార్యక్రమాలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలని పేదలకు ఇందిరమ్మ ఇల్లు రావాలని అహర్నిశలు ఈ ప్రభుత్వం శ్రమిస్తుంది బి ఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలయింది దాన్ని చక్కదిద్దుకుంటూ సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు 500 కే గ్యాస్ 200 యూనిట్ కరెంటు లాంటి పథకాలు ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రారంభించిన మన నియోజకవర్గంలో 30 వేల పైచిలుకు రైతులకు రుణమాఫీ అయింది బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు 33 కోట్లు ఇరిగేషన్ కు 10 కోట్లు ఫిలాయిపల్లికి 93 కోట్లు ధర్మారెడ్డి కాల్వకు 129 కోట్లు నిధులు తెచ్చాం. ఓట్ల నాడే రాజకీయం ప్రాణం ముఖ్యం కాబట్టి రాజకీయాలు అతీతంగా సిఎంఆర్ ఎఫ్ ఎల్ ఓ సి ప్రజలు అందిద్దాం. నా శక్తి మేరకు ఈ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తాను కేటీఆర్ పైన కేసు పెడితే రాద్ధాంతం చేస్తుండ్రు 55 కోట్ల రూపాయలను గుట్టుచప్పుడు కాకుండా విదేశీ కంపెనీలకు బయలు చేశారు ఇది అవినీతి కాదా నీటిపారుదల విషయంలో ఉమ్మడి నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు మన సమస్యలను పరిష్కరించే మన ప్రజా ప్రభుత్వం ఇది ఎల్లవేళలా అండగా ఉంటా ఈ కార్యక్రమంలో నగరికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గాజుల సుకన్య శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షులు స్థానిక కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీరేశం

*నకిరేకల్, ప్రభాతవార్త. జనవరి. 11*

సమాజాభివృద్ధిలో తమవంతుపాత్రను పోషిస్తూ జర్నలిజంలో వృత్తి విలువలను కాపాడేపత్రిక వార్త దినపత్రి అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు శనివారం నకిరేకల్ లోని పన్నాలగూడెంలోగల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వార్త దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయం మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల. మాధవరెడ్డి మండల పార్టీ



అధ్యక్షులు ఏసు పాదం మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్ గాదగోని కొండయ్య నరేందర్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ రాజు శ్రీనివాస్ లింగాల వెంకన్న మరియు కౌన్సిలర్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## శౌరయ్య మృతదేహానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి ॥** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల తాటికల్ రోడ్డు 18వ వార్డు చెందిన తిరగమల్ల శౌరయ్య అనారోగ్యంతో మృతి చెందారు శౌరయ్య మృతి దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు గౌడ్. బొప్పని యాదగిరి . రూపాని బిక్షం. మామిడికాయల నాగయ్య. లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## పేద విద్యార్థులను గురుకుల పాఠశాలలో చేర్పించాలి

కౌన్సిలర్ సుకన్యను కలిసిన ప్రిన్సిపల్ శోభారాణి



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి ॥** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జే శోభారాణి టీచర్ కే నాగలక్ష్మి గురుకుల పాఠశాలలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు న్యూ అడ్మిషన్ల చేర్పించే ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నకిరేకల్ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ ని తన నివాసంలో కలిసి పేద విద్యార్థులను చేర్పించాలని కోరారు

## బుచ్చమ్మ దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,జనవరి॥,ప్రభాతవార్త:** చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి తల్లి బుచ్చమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా, శనివారం దశదిన కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై బుచ్చమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగ భూషణం, మాజి ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, రవినాయక్, సిరాజ్‌ఖాన్,మాజి జెడ్పీటిసి హరినాయక్, కాయితి జితేందర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్‌యాదవ్, గునమోని కొండల్, నర్సిరెడ్డి, పున్న వెంకటేశ్వర్లు, రాజేష్‌రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిద అనుబంధసంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## గుంజ వెంకటరమణ మృతి పట్ల సంతాపం

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి ॥ ప్రభాతవార్త** హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఐఎన్‌టియుసి అనుబంధ హమాలీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు గుంజ వెంకన్న మాతృమూర్తి గుంజ వెంకటరమణ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆమె పార్థీవ దేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు చింతకాయల రాము,చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,ఎడ్ల విజయ్,మేళ్లచెరువు ముక 2ంటి,కందుల వెంకన్న,గుంజ వెంకన్న,ఇతర హమాలీ యూనియన్ నాయకులుపాల్గొనా ్న రు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*చిట్యాల రూరల్, జనవరి 11, ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఒడిశా రాష్ట్రం డెబుగాం తాలూకా నాభారంగాపూర్ కు చెందిన కమల్ సాయి గత కొద్ది రోజులుగా మండలంలోని వెలిమినేడు గ్రామశివారులోని ఇటుక బట్టీల్లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి స్వగ్రామానికి వెళ్లేందుకు వెలిమినేడు వద్ద రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అతడిని ఢీకొట్టింది. దీంతో కమల్ సాయి (35) తలకి తీవ్రగాయాలయ్యి మృతిచెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.

## సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

*కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త:*



ఫిబ్రవరి రెండవ తేదీన సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించ నున్నట్లు జిల్లా అధ్యక్షుడు మా శెట్టి అనంతరాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26 సంవత్సరానికి గానుఆర్యవైశ్య సంఘం జిల్లా ఎన్నిక ఫిబ్రవరి రెండవ తేదీన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి కోదాడ డివిజన్ కు చెందిన కోదాడ పట్టణం, కోదాడ మండలం, అనంతగిరి, నడిగూడెం, మునగాల, చిలుకూరు మండలాలకు చెందిన వారు మాత్రమే నామినేషన్లను దాఖలు చేయవలసి ఉంటుందన్నారు. ఈనెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో నామినేషన్లను దాఖలు చేయాలన్నారు పోటీ చేసేవారు వ్యక్తిగతంగా నామినేషన్ ఫారం ను తీసుకొని నింపి దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. అదే రోజున దరఖాస్తులను పరిశీలించి తుది జాబితాను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు

## గాజుల సుకన్య శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వేముల

*ప్రభాత వార్త. జనవరి 11*



తి.దిది (ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ) గిశిదిది ఆదేశానుసారం ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ ఆల్కాలాంబ తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీ మొగిలి సునీత రావు నాయకత్వం లో మహిళ కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదులో తెలంగాణలో అగ్రభాగాన నిలిచి, మహిళ కాంగ్రెస్ పార్టీ లో విశేష సేవలకు గాను ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గా ఎన్నిక కాబడిన శ్రీమతి గాజుల సుకన్య శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేసి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఘనంగా సన్మానించడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేయనున్న పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త జనవరి ॥** శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యా లయంలోని సమావేశ మందిరంలో పై పథకాల సంసిద్ధత, కార్యాచరణ ప్రణాళిక, పథకం ముఖ్య ఉద్దేశాలు ,విధివిధానాలు, తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధి .కారులు, ఆర్డీవోలతో సమావేశం నిర్వహించారు. శుక్ర వారం రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులు,రాష్ట్ర స్థాయి అధికారులతో హైదరాబాద్ లో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయా పథకాల అమలుపై నిర్దేశించిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న పథకాలలో రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే ప్రతి సంవత్సరం ఎకరాకు 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, భూభారతి (ధరణి పోర్టల్ )లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తింపు, వ్యవసాయ యోగ్యం కానీ భూములను నిర్ధారించే పద్ధతి వివరాలను కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా విడతకు 6000 రూపాయలు చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నమోదైన భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబం, ఈ పథకం కింద జాబ్ కార్డు కలిగి ఉండి, 2023 24 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన వారు అర్హులని తెలిపారు. మరో పథకం కొత్త రేషన్ కార్డులకు సంబంధించి గ్రామ, మున్సిపల్ పట్టణ స్థాయిలో నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఎంపీడీవోలు, పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లకు ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని, వన్ స్టేట్ వన్ రేషన్ కార్డు పద్ధతిలో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని, అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక రేషన్ కార్డులో మాత్రమే ఉండేలా ప్రభుత్వం ఆదేశించిందని వెల్లడించారు. ఇంది రమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి స్థలం ఉండి ఇల్లు లేని వారు, దారిద్ర రేఖకు దిగువానున్న వారు, అద్దె ఇండ్లలో నివాసం ఉండేవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగు తుందని తెలిపారు.ఇందులో వితంతువులు, భూమి లేని వ్యవసాయ కార్మికులు, పారిశుధ్య కార్మికులు, వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ నాలుగు పథకాల అమలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం కార్యాచరణ ప్రణాళిక రూపొం దించాలని చెప్పారు.ఈ పథకాల అమలుపై జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షతన ఈ నెల 12 న ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించ నున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. నాలుగు పథకాల అమలుకు గ్రామ,మున్సిపల్ వార్డు స్థాయిలో బృందాలను ఏర్పాటు చేయాలని, బృందాలు ఈ నెల 15 లోగా క్షేత్రస్థాయి పరిశీలన షెడ్యూల్ ని రూపొందించాలని, 16 నుండి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని, ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలు ,మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో లబ్ధిదారుల జాబితాను రూపొం దించాలని ,ఆదే సమయంలో అన్ని పథకాల కింద గ్రామసభలలో ఆమోదించిన లబ్ధిదారుల జాబితాలను డేటా ఎంట్రీ పూర్తి చేయాలని, 25 లోగా జిల్లా ఇన్చార్జి మంత్రి చే లబ్ధిదారుల జాబితాను ఆమోదం తీసుకుని, 26 నుండి పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పై కార్యాచరణను దృష్టిలో ఉంచుకొని గ్రామసభల షెడ్యూల్ జాబితాను వెంటనేతయారుచేసి సమర్పించా ల్సిందిగా ఆమె ఆదేశించారు. అలాగే ఈ నెల 19 నుండి గ్రామాలలో గ్రామసభ షెడ్యూలెస్ పై టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని, గ్రామసభల షెడ్యూల్ తో పాటు, పై పథకాలపై జిల్లా, మండల స్థాయిలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని, గ్రామ సభల్లో చేసిన తీర్మానాలు, జాబితాలను జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ పై నాలుగు పథకాలపై రూపొందించాల్సిన షెడ్యూలు, బృందాల ఏర్పాటు, గ్రామ సభల నిర్వహణ, అందుకు తగ్గ ఏర్పాట్లు తదితర అంశాలపై వివరించారు. రైతు భరోసా విధివిధానాలను వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, నూతన రేషన్ కార్డులపై జిల్లా పౌరసరఫరాల ఆధికారి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల పై గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్ తదితరులు వివరించారు. ఈ సమావేశానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్ ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా అధికారులు హాజరయ్యారు.





# నల్లగొండ వార్త

## 13న కట్టంగూరులో గోదా కళ్యాణం

**కట్టంగూర్, జనవరి 11, ప్రభాతవార్త**

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో ఈనెల 13వ తేదీ సోమవారం భోగి పండుగ పర్వదినాన శ్రీ గోదా రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వైభవపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం గో దూళసమయంలో గోదా అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై గోదా రంగనాయక స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు. కళ్యాణంలో కూర్చునేందుకు ఆసక్తిగల భక్తులు తన సంప్రదించాలని కోరారు.

## చింతల పుల్లయ్య కుటుంబానికి పిన్నపురెడ్డి ఓదార్పు


**కట్టంగూర్, జనవరి 11, ప్రభాతవార్త**



మండలంలోని కలిమేర గ్రామానికి చెందిన చింతల పుల్లయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి శనివారం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా పుల్లయ్య కుటుంబానికి రూపాయలు ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. పుల్లయ్య కుటుంబానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల శంకర్, కత్తుల హనుమంతు, చింతల వెంకన్న , పూదూటి నరహరి, చింతల బాలు, కట్ట బాలు, చింతపల్లి నరేందర్, చింతల శంకర్, కమ్మంపాటి లింగమ్మ, గద్దపాటి పుషమ్మ, పాల్గొన్నారు.

## వైభవంగా కూడార్రై మహోత్సవం

**కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో వేంచేసి ఉన్న రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస కార్యక్రమాలలో భాగంగా శనివారం కూడార్రై మహోత్సవం వైభవంగా జరిగింది. దేవాలయ అర్చకులు శ్రీకృష్ణ, గోదా అష్టోత్తర పూజ తదనంతరం తిరుప్పావై సేవా కాలం నిర్వహించి 108 గంగాల గిన్నెలో పాయసం నివేదన చేశారు. నీరాజన మంత్రపుష్పాల అనంతరం వచ్చిన భక్తులకు కూడార్రై ప్రసాదం అమ్మవారి గాజులు కుంకుమ అందజేశారు . జనవరి 13న శ్రీ గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు తెలిపారు. అదేవిధంగా దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం, హైందవ స్త్రీలు, పిల్లలపై జరుగుచున్న అఘా యిత్యాలు నశించి రక్షింపబడాలని, గోవుల రక్షణ జరగాలని శ్రీ సుదర్శన నరసింహ హోమం, వాసుదేవ మహామంత్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ముదుంబా విష్ణువర్ధనాచార్య, యాదా శ్రీనివాసరావు, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, పుల్లేశ్వరశర్మ, రాకేశ్ శర్మ కన్నెబోయిన సింగరయ్య, హరిహర భజన మండలి మహిళా భక్తులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్వర్ణకారులపై పోలీసుల వేధింపులు మానుకోవాలి

**కోదాడ, జనవరి 11, ప్రభాతవార్త:**



స్వర్ణకారులు, వెండి బంగారం వ్యాపారస్తులపై పోలీసుల వేధింపులు మానుకోవాలని విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకులు కొండోజు నరసింహ చారి అన్నారు. శనివారం స్థానిక బులియన్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన విశ్వకర్మ చైతన్య సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కార్పొరేటు నగల షాపులు వచ్చి చిన్న వ్యాపారస్తులు, స్వర్ణకారులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ఎప్పుడో బ్రిటిష్ వారు పెట్టిన చట్టాలతో దొంగ బంగారం రికవరీ పేరిట పోలీసులు స్వర్ణకారులను, వ్యాపారస్తులను వేధించడం మానుకోవాలి అన్నారు. చట్టాల్లో మార్పులు చేసి నిజంగా దొంగతనం చేసిన వ్యక్తి పట్టుబడితే అతని ఆస్తులు అమ్మి సొమ్ము రికవరీ చేయాలి లేనిపక్షంలో కఠిన శిక్షలు వేసి జీవితాంతం జైల్లో ఉంచాలి అన్నారు. ఈ సమావేశంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పోలోజు అంజి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాసరావు, అనంతరపు బ్రహ్మం, కందుకూరి ప్రదీప్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి, మంత్రిని సన్మానించిన రాజ రమేష్ యాదవ్



**హాలియా, ప్రభాత వార్త, జనవరి ॥:** నాగార్జునసాగర్ లో నిర్వహించే గిరిజన శిక్షణా తరగతులకు విచ్చేసినటువంటి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాని రాజ రమేష్ యాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క , ఉత్తంకుమార్ రెడ్డిలకు పుష్పగుచ్చ అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గం, అనుమల మండల యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడ.. ఏదీ జాడ?

## నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు
## కనిపించని క్రీడా పరికరాలు
## కొరవడిన నిర్వహణ
## లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం
## క్రీడలకు దూరమవుతున్న క్రీడాకారులు
## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

*భువనగిరి,జనవరి 11 ప్రభాత వార్త :*

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని.. క్రీడలకు పెద్దపీట వేయాలని.. ఆ టలతో ఆం ోగ్యక ౕరమైన వాతావరణం అంది ంచాలన్న లక్ష్యంతో గత ప్రభుత్వ హయాంలో పల్లెల్లో ఆర్భాటంగా క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చ ు ట్టా ర ు . గ్రా మా ని కొ క టి కేటాయించి.. ఈ మేరకు రూ. లక్షల్లో నిధులు మంజూరు చేసి మైదానాలను సిద్ధం చేశారు. ఆ తర్వాత వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో అవి నేడు నిరుపయోగంగా మారాయి. ఫలితంగా క్రీడా ప్రాంగణాల పేరిట ఏర్పాటు చేసిన మైదానాలు నేడు పిచ్చి మొక్కలతో నిండిపోయాయి. కొన్ని గ్రామాల్లో క్రీడా మైదానాలకు అనువుగానిచోట క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుతున్నారే తప్ప ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చకుండానే కొంతమంది అధికారులు మమ అనిపించారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ప్రహరీలు గోడలు లేక వైపు,క్రీడా పరికరాలు కనిపించక మరో వైపు నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలో క్రీడా ప్రాంగణాలు అలంకారప్రాయంగా మిగిలాయి. ఫలి తంగా గ్రామీణ క్రీడాకారులు ఆటలకుదూరమవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లక్షలు ఇచ్చి 21 24 క్రీడా ప్రాంగణంలో నిర్మించింది.ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 542,నల్గొండ జిల్లాలో 893, సూర్యాపేట జిల్లాలో 689 చొప్పున క్రీడా ప్రాంగణాలను నిర్మించారు. జిల్లాలో 17 మండల పరిధిలో ని 421 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ వాటి పరిధిలో అనేక గ్రామాల్లో అనువుగాని చోట క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేసి బోర్డులు తగిలించి చేతులు దులుపుకున్నా రే తప్ప ఏ ఒక్క క్రీడాకారునికి ఉపయోగపడని దాఖలాలు కో కొల్లాలుగా ఉన్నాయి. వాస్తవంగా క్రీడాపాంగణాలు ఏర్పాటు చేసి ఆడుకునేందుకు కావాల్సిన స్పోర్ట్స్ మెటీరియల్ ఎన్ఆర్ఈజీ ఎస్ కింద ప్రతి పంచాయతీకి అందజేశారు.నిర్వహణ కరువై మైదానాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో వీటిని ఉపయోగించే వారు లేక నేడు పిచ్చిమొక్కలు మొలిచాయి. కొన్ని క్రీడా ప్రాంగణాలు తాగుబోతు లకు అడ్డాగా మారుతున్నాయి. చాలా గ్రామాల్లోమైదానాలు దూరంగా ఉండడంతో ఉపయోగించుకోలేని వాతావరణం క్షేత్రస్థాయిలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది . గ్రామాల్లోని క్రీడా ప్రాంగణాల చుట్టూ ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టకుండానే చుట్టూ మొక్కలు నాటి వదిలేశారు. సద్వినియోగం చేసుకోవాలి ప్రతి పంచాయతీకి ఒక క్రీడాప్రాంగణం ఉండాలనే ఆలోచనతో గత ప్రభుత్వంలో వీటిని ఏర్పాటు చేశారు. జిల్లా పరిధిలోని మోత్కూరు,అడ్డగూడూరు, ఆత్మకూరు,గుండాల, మోట కొండ ూరు,ఆలేరు,యాదగిరిగుట్ట, వలిగొండ, రామన్నపేట, తుర్కపల్లి, పోచం పల్లి, బొమ్మలరామరం, తదితర తదితర మండల పరిధిలోని అనేక గ్రామాల్లో క్రీడాప్రాం గణాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. గ్రామాలకు కిలోమీటర్ నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో నిర్మించడంతో యువతీయువకులు అక్కడికి వెళ్లడం లేదు. క్రీడా ప్రాంగణాల్లోచెట్లు, గడ్డి మొలిచినా అధికారులు పట్టించుకో వడం లేదు. కొన్ని ప్రాంగణాల్లో బిగించిన సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకెళ్ళిన సంఘటనలు సైతం లేకపోతే.కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్ బా ల్, క్రికెట్,టెన్నిస్ తో పాటు పలు రకాల క్రీడ లకోసం ప్రత్యేకంగా కోర్టులను నిర్మించారు . క్రీడా ప్రాంగణం కోసం కేటాయించిన స్థలం కోసం రూ.70 వేల నుంచి రూ.1.50 వెచ్చించి చదును చేశారు. నిర్మాణం చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు వాటిలో ఆటలు ఆడిన దాఖలాలు మచ్చుకైనా కనిపించవు. ప్ ర హ రీ ల ు లేకపోవడంతో ఆట స్థలాలకు కనీసం రక్షణ లేకుండా పోయింది. నేడు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అనేక గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలన్నీ వెలవెలబోతున్నాయి. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అధికారులు అలసత్వంతో నేడు క్రీడా ప్రాంగణాలు పిచ్చి మొక్కలతో నిండిపోయి నిరూపయంగా దర్శనమిస్తున్నాయి.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్దేశించిన ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల చుట్టూ ప్రహరి గోడలు ఏర్పాటు చేసి క్రీడాకారులకు ఉపయోగపడే క్రీడా సామాగ్రిని పంపిణీ చేసి మట్టిలో దాగిన మాణిక్యాలను వెలికి తీసేందుకు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.







# నేడు నేరేడుచర్లలో మంత్రి ఉత్తమ్ పర్యటన

## 18.57 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

*నేరేడుచర్ల జనవరి 11 ప్రభాతవార్త*

రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈనెల 12న నేరేడుచర్ల పట్టణము మండలంలో 18.57 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.నేరేడుచర్ల మండలం దిర్శించర్లలో సి ఆర్ ఆర్ నిధులు 3.20 కోట్లతో దిర్శించర్ల నుండి చిట్టెపు బారి గూడెం వరకు బీటీ రోడ్డు. నేరేడుచర్ల పట్టణంలోని శివాలయం బైపాస్ ఆర్చి వద్ద టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 2.79 కోట్లతో జాన్ పహాడ్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి హుజూర్ నగర్ ఆర్ అండ్ బిరోడ్డు వరకు వీటి రోడ్డుకు. 52 లక్షలతో జాన్ పహాడ్ రోడ్డు నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు సిసిరోడ్డుక 1.30 కోట్లతో మెయిన్ రోడ్ నుండి హిందూ స్మశానవాటిక వరకుసిసి రోడ్డు కు శం కనేరేడుచర్ల ఎన్ఎస్పిక్యాంప్ వద్ద ఎస్ డి ఎఫ్ నిధులు 1.50 కోట్లతో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత సిసి రోడ్లు మురుకు కాలువ పనులకు .నేరేడుచర్ల మార్కెట్ యార్డ్ దగ్గర టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 1.39 కోట్లతో మార్కెట్ ఆఫీసు నుండి జాన్ పహాడ్ రోడ్డు వరకు సిసి రోడ్డు క 30 లక్షలతో గ్రంథాలయ భవన నిర్మాణానికి33 లక్షలతో ఎన్ టి ఆర్ నగర్ లో సిసి రోడ్లకు శంఖుస్థాప ననేరేడుచర్ల లోని శిశు మందిర్ వద్ద టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 2.84 కోట్లతో ఆర్3 కాలువ నుండి 6వ వార్డు కల్వర్టు వరకు సీసీడ్రైన్ కు 1.30 కోట్లతో ఆర్3 కాలువ నుండి శిశుమందిర్ వరకు సిసిరోడ్డు కు 40 లక్షలతో నేరేడుచర్ల టౌన్ హాల్ మొదటి అంతస్తు నిర్మాణంకు నేరేడుచర్ల శాంతినగర్ లో టి యు ఎస్ ఐ డి సి నిధులు 2 కోట్లతో శాంతినగర్ బి టి రోడ్డు నుండి కమలా నగర్ వరకు సీసీరోడ్డుకు నేరేడుచర్ల మండలం, కల్లూరులో రాష్ట్రస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు ప్రారంభంకల్లూరులో 70 లక్షలతో నేరేడుచర్ల మండల పరిధిలో మజురైన సిసి రోడ్లకు శంఖుస్థాపన చేయనున్నారు.

# బీఆర్ఎస్‌లోనే మహిళలకు ప్రాధాన్యత

*యాదగిరిగుట్ట, జనవరి 11, ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ హయంలో మహిళలకు మంచి ప్రాధాన్యత కల్పించారని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నియోజకవర్గ స్థాయి నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలకు ప్రాధాన్యత తగ్గిందని, రాష్ట్రంలో మహిళలు, యువతులపై దాడులు పెరిగాయన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీలో మహిళలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తామని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అ ధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, నాయకులు కల్యాకొలను సతీష్‌రాజ్, గడ్డం చంద్రం, దేవపూజ అశోక్ తదితరుల ఉన్నారు.

# ప్రణయ్ హత్య కేసు ప్రధాన నిందితుడు తప్పుడు జమానత్‌లతో బెయిల్‌కు ప్రయత్నం

## న్యాయస్థానం అదేశాలతో చేపట్టిన విచారణ
## తప్పుడు జమానతులుగా గుర్తింపు..ముగ్గురు
## నిందితుల అరెస్ట్: రిమాండ్
## -మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు

*మిర్యాలగూడ, జనవరి 11 ప్రభాతవార్త*



దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన సుభాష్‌శర్మ బెయిల్ విషయమైజిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కోర్టులో అందజేసిన జమానత్‌లు తప్పుడవని పోలీసుల విచారణలో తేలడంతో తప్పుడు జమానతులను తయారు చేసిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి రాజశేఖర్‌రాజు వివరాలను వెల్లడించారు.నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో 2018లో జరిగిన ప్రణయ్‌హత్య కేసులో బీహార్ రాష్ట్రానికి చెందిన ప్రధాన నిందితుడు సుభాష్‌శర్మపై కేసును 8ఏళ్లుగా న్యాయ అధికారులతో కలిసి విచారణ సాగిస్తున్నట్లు చెప్పారు.సదరు ప్రధాన నిందితుడు సుభాష్‌శర్మకు బెయిల్ వస్తే విచారణకు అటంకం ఏర్పడుతుందని, కోర్టుకు గతంలో రెండుపర్యాయాలు విజ్ఞప్తి చేసిన మేరకు బెయిల్‌ను గౌరవన్యాయస్థానం రద్దు చేసిందన్నారు. కేసు తుది దశకు వచ్చిన క్రమంలో2024 నవంబర్‌లో విచారణ ఖైదీ సుభాష్‌శర్మ బెయిల్ కోసం హైకోర్టును అశ్రయించగా ..బెయిల్ మంజూరు చేస్తూ విచారణజరిగే కోర్టులో జమానత్‌లు సమర్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని న్యాయవాది ద్వారా తెలుసుకున్న నల్లగొండజిల్లా కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన వంగాల సైదులు సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖాళీ జమానత్ ఫారాలనుకొనుగోలు చేసి పాములపాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం పేరిట ముద్రలను తయారు చేసి వాటితో నకిలీ జమానత్ పత్రాలను జిల్లా కోర్టులో అందజేశారు. ఈ కేసును విచారణ చేస్తున్న నల్లగొండ ఎస్సీ,ఎస్టీ న్యాయస్థానం జమానత్ పత్రాలను పరిశీలన నిమిత్తంపోలీస్ ఉన్నతాధికారులకు పంపింది. దీంతో వారి అదేశాలతో వేములపల్లి, మాడ్గులపల్లి పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టగాపాములపాడ్ గ్రామ కార్యదర్శి మున్నా సైదులు తాను ఎలాంటి జమానత్ పత్రాలు జారీ చేయలేదని చెప్పారు. ఇదే విషయమైసంబంధిత కార్యదర్శి వేములపల్లి పోలీస్‌స్టేషన్‌లో వంగాల సైదులు, పాములపాడ్ గ్రామానికి చెందిన చింతచెర్ల దేవయ్య, ముక్కామల మల్లేష్‌లపైఫిర్యాదు చేశారు. విచారించిన పోలీసులు ఈ ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. తప్పుడు దృవపత్రాల తయారీ కేసులో పత్రాల ప్రధాన నిందితుడు వంగాల సైదులుపై 21 దొంగతనం కేసులు నమోదైనట్లు డిఎస్‌పి చెప్పారు. నేరస్తుల నుండి స్మార్ట్ ఫోన్,మోటర్ సైకిల్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సిఐ వీరబాబు, వేములపల్లిఎస్ఐ వెంకటేశ్వర్లు లున్నారు.

# మట్టపల్లి లో ఘనంగా కుడారై ఉత్సవం

*మఠంపల్లి జనవరి 11 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదాదేవి అమ్మవారికి మాసం మొత్తం తిరుప్పావై సేవా కాలము ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి దీనిలో భాగంగా శనివారం ఉదయం 11 గంటలకు ఆలయంలో అర్చకులు బద్రీ నారాయణ చార్యులు నరసింహచార్యులు ఆధ్వర్యంలో కుడారై ఉత్సవమును అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు అనంతరం కూడారై ప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయకుమార్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యారంగాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### -జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

*మిర్యాలగూడ, జనవరి 11 ప్రభాతవార్త*




రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యావస్థను బలోపేతం చేస్తామని పలు వాగ్దానాలు చేసి ఇప్పుడు విస్మరించిందని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ నల్లగొండజిల్లా కమిటి సమావేశాన్ని స్థానిక టీచర్స్ భవన్ యూటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 87కోట్ల స్కాలర్షిప్‌లు వెంటనే విడుదల చేసి విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు ఇబ్బందులుపడకుండా చూడాలన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలకు, సంక్షేమ హాస్టళ్లకు , కస్తూర్బాగాంధీ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించడకుండా అద్దె భవనాల్లో నడుస్తుండడంతో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేకుండానే విద్యను అభ్యసిస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపి సొంతభవనాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు అకారపు నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు సైదానాయక్,లక్ష్మణ్, వెంకటేష్, రవీందర్, జగదీష్, వీరన్న, సంపత్, నవదీప్, త్రిష, పుష్పలత, చరణ్, వర్షిత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 60 కోట్ల అప్పుల్లో మదర్ డయిరీ

*రాజాపేట, జనవరి 11 ప్రభాతవార్త*

చరిత్ర కలిగిన నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార యూనియన్ మదర్ డైరీ 60 కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయింది. యూనియన్ స్థిరాస్తులు అమ్మితేనే తప్ప సమస్య పరిష్కారం అయ్యే పరిస్థితులు కానరావడం లేవంటూ పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘ అధ్యక్షులు హాజరై స్థిరాస్తులు విక్రయించేందుకు తీర్మానించాలని కోరారు. ఈనెల 9వ తేదీన మదర్ డైరీ మేనేజింగ్ డైరెక్టర్ పేరుతో 26వ సర్వసభ్య ప్రత్యేక సమావేశం నోటీసులు పంపిణీ చేశారు. ఇట్టి నోటీసు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతూ మదర్ డైరీ పై తీవ్ర చర్చ కొనసాగుతోంది. నార్మాక్ యూనియన్ సుమారు 60 కోట్ల రూపాయల ఆర్థిక భారం ఏర్పడి రోజువారి కార్యక్రమాలు నిర్వహించుట కూడా కష్టతరం ఉందని స్థిరాస్తులు అమ్మాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 2015 సంవత్సరంలో మదర్ డైరీ ఢిల్లీ వారితో ఉన్న మార్కెటింగ్ ఒప్పందం రద్దు చేసుకుని నార్మల్ మదర్ డైరీ బ్రాండ్ పై పాల విక్రయాలు జరిపిన సందర్భంలో మార్కెట్లో ఇతర డైరీలతో పోటీ మరియు మదర్ డైరీ బ్రాండ్ ను మార్కెట్లో ప్రమోట్ చేసే క్రమంలో అధిక వ్యయం వెచ్చించవలసి వచ్చిందని దీంతో ఆదాయం కంటే ఖర్చు అధికము అయిందని పాల సేకరణ కంటే విక్రయాలు తక్కువగా ఉన్నందున మిగిలిన పాలను పౌడర్ గా మార్చేందుకు లీటర్ కు 15 రూపాయలు చొప్పున నష్టం వచ్చిందని వివరించారు. అంతేకాకుండా కరోనా సమయంలో పాల విక్రయాలు గననీయంగా తగ్గడం వల్ల అడ్మినిస్ట్రేటివ్ వ్యయాలు అధికమై యూనియన్ యొక్క ఆర్థిక పరిస్థితి క్షీణించినందున దశలవారీగా బ్యాంకుల నుండి రుణాలు తీసుకోవడం తప్పనిసరి అయిందని వివరించారు. దీంతో సుమారు 35 కోట్ల రూపాయలు బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్నట్లు వివరించారు అట్టి రుణంపై సంవత్సరానికి నాలుగు కోట్ల రూపాయలు వడ్డీ చెల్లించడంతోపాటు రైతులకు నాలుగు పక్షంలో పాల సేకరణ బిల్లులు సుమారు 20 కోట్ల వరకు, డైరీ ప్లాంట్లు రోజువారీ కార్యకలాపాల కోసం వివిధ ఫార్ములా వారి నుండి కొనుగోలు చేసిన డైరీ కన్స్యూమబుల్స్ డైరీ పరికరంలో కొనుగోలు సంబంధించి సుమారు 5 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నట్లు చెప్పారు. మొత్తం యూనియన్ పై 60 కోట్ల రూపాయల రుణభారం ఏర్పడినట్లు వివరించారు. అందుకోసం యూనియన్ 2003 సంవత్సరంలో అనువర్తనం చెందిన తర్వాత అర్జించిన లాభాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యూనియన్ పేరున కొనుగోలు చేసిన భూముల నుండి చిట్యాల గ్రామం పరిధిలో 29 ఎకరాలు మిర్యాలగూడ గ్రామం వద్ద 1.5 ఎకరాల భూమిని విక్రయించి తద్వారా వచ్చిన సొమ్ముతో రుణాలు బకాయిలు చెల్లించుటకు ప్రతిపాదించినట్లు చెప్పారు. అందుకోసం ఫిబ్రవరి 7వ తేదీన శుక్రవారం ఉదయం 11 గంటలకు హయత్ నగర్ లోని మదర్ డైరీ కార్యాలయంలో యూనియన్ లో సభ్యత్వం ఉన్న పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘ అధ్యక్షులు సమావేశానికి హాజరుకావాలని ఎండి లేఖలో పేర్కొన్నారు. కాగా కొత్తగా ఏర్పడిన పాలకవర్గమును, ఆదుకుంటామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలను పాడి రైతులు విమర్శిస్తున్నారు. రాజకీయ వేదికగా మారడం, మదర్ డైరీలోని లోటుపాట్లను సవరించకపోవడం ఈ పరిస్థితికి కారణమని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఆస్తులను అమ్మడం పరిష్కారం కాదని, 100 కోట్ల రూపాయలు మదర్ డైరీ కి అందజేసి పాడి రైతుల శ్రేయస్సు కోరుకోవాలని హితవు పలికారు. ఏదేమైనా మదర్ డైరీ చరిత్రను తిరగరాసే విధంగా ఫిబ్రవరి 7వ తేదీ వేదిక కానుందని రైతులంటున్నారు.

## ప్రధానోపాధ్యాయుల సంఘం నూతన కాలమానిని ఆవిష్కరణ

*రాజాపేట, జనవరి 11 ప్రభాతవార్త.*



రాజపేట ఎమ్మార్సీ వద్ద తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధనోపాధ్యాయుల సంఘం 2025 సంవత్సర కాలమానిని (క్యాలెండర్) ను మండల విద్యాధికారి చందా రమేష్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల మండల కన్వీనర్ ఎం. శశి కుమార్ ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో మండలం లోని ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్, జిల్ల ప్రభాకర్, ఏం. శ్రీనివాస్ రెడ్డి , వసంత, కిరణ్మయి, జి. కోటిరెడ్డి, విజయలక్ష్మి , శ్రీ శ్రీనివాసులు, శోభ, జయంత. తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాజపేట మండల పార్టీ అధ్యక్షులుగా మేకల రమేష్ ఎన్నిక

*రాజాపేట, జనవరి 11 ప్రభాతవార్త*



రాజాపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులుగా మేకల రమేష్ ఎన్నికయ్యారు. శనివారం పార్టీ బాధ్యులు ఈ విషయాన్ని వెల్లడి ంచారు. నమిల గ్రామానికి చెందిన మేకల రమేష్ మండలంలో పార్టీ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన వ్యక్తి. గత ఎన్నికల్లో కూడా మండల పార్టీ అధ్యక్షునిగా పోటీలో ఉండి పార్టీ పెద్దల సూచనల మేరకు పోటీ నుండి రమేష్ విరమి ంచుకున్నాడు. మండల పార్టీ అధ్యక్షునిగా రమేష్ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలుపుతూ సత్కరించారు.

## తెలుగు వెలుగు సాహితీ వేదిక నంది పురస్కారం అందుకున్న తెలుగు ఉపాద్యాయిని సోమయాజులభవాని.

*మఠంపల్లి జనవరి 11 ప్రభాతవార్త:*

గ్రామమునకు చెందిన తెలుగు ఉపాాథ్యా యిని ప్రస్తుతం జెడ్. పి.హె చ్.యస్ పెదవీడు లో పని చేయు చున్న సోమయాజుల భవాని విద్యాసేవా రంగంలో విశిష్టమైన సే వలు అందించినందుకుగాను హైద రాబాద్ లోని త్యాగరాయ గానసభలో శనివారం జరిగిన తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు 2025 తెలుగు వెలుగు నంది పురస్కార మహోత్సవం లో నంది పురస్కారం అందుకున్నారు ఇసందర్భంగా తన సేవలను గుర్తించి నందుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక వారికి ఆమె ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్వస్వతి ఉపాసకులు దైవజ్ఞ శ ర్మతెలుగు వెలుగు వ్యవస్థాపకులు పోలోజ్ రాజ్ కుమార్ విశ్వ కళా విరాట్ బ్రహ్మశ్రీ డా. వంగాల శాంతి కృష్ణ కవి గుర్రం జాషువా వారసురాలు అమృతపూడి రేవతి సాహితీ వేదిక సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మఠంపల్లి గ్రామస్తులు ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు



## మిర్యాలగూడ




## వేయి గొంతుకలు,లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయాలి

*:మాడుగులపల్లి, జనవరి 11 ప్రభాత వార్త.ఫిబ్రవరి 7న*



హైదరాబాదులో జరగబోయే మాదిగల వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయడం కొరకు, మండల కేంద్రంలో శనివారం కళాకారుల ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఎస్ పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న పాల్గొని మండల కేంద్రంలో డప్పు చప్పులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరి సోమన్న మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారధ్యంలో 30 ఏళ్ల మాదిగల ఆత్మగౌరవ పోరాటానికి అంతిమంగా జరుగుతున్న మాదిగల వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాసభను మాదిగలందరూ ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మచ్చ ఏడుకొండలు,మడుపు శీను,దైద సత్యం,బకరం శ్రీను,మునుగోటి యాదయ్య, ఎం జె ఎఫ్ మిర్యాలగూడ డివిజన్ ఇంచార్జ్ దర్శనం రాంబాబు మాదిగ,దర్శనం శ్యాంప్రసాద్,బోడ సునీల్,చిట్యాల సురేందర్ మాదిగ, ఇరుగు శ్రీశైలం, చెరుకుపల్లి రాజు మాదిగ,బొల్లెంపల్లి శ్రీను, గుడుగుంట్ల శ్రవణ్,కళాకారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్జున్

*మాడుగులపల్లి, జనవరి 11 ప్రభాత వార్త*



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని,కుక్కడం గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం నాడు ప్రారంభించిన మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడ బోయిన అర్జున్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు, యువత లో, స్నేహపూర్వక , మానసిక, శారీరక పెరుగుదలకు చక్కటి వాతావరణం కల్పిస్తుందని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆర్ సి రెడ్డి, బట్టు మాధవ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు గోవింద్ రెడ్డి,యువత, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వార్త కాలమాని ని ఆవిష్కరించిన ఎస్ ఐ కృష్ణయ్య

*మాడుగులపల్లి, జనవరి 11 ప్రభాత వార్త*

పత్రికలు సమాజంలో వివిధ వ్యవస్థ లను, ప్రజలను, ప్రభుత్వ అధికారులను సంధానం చేస్తూ, ప్రజా సమస్యలను,ప్రభుత్వానికి వినిపిస్తూ, పౌరుల హక్కులను కాపడుటలో తనవంతు పాత్రను నిర్వర్తిస్తుందని, సమాజంలో మీడియా పాత్ర ఎంతో కీలకమైనద ని, మాడుగులపల్లి ఎస్ ఐ, ఎస్ కృష్ణయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, మొదలగువారు పాల్గొన్నారు.



# రహదారి భద్రతా నియమాలను శ్రద్ధగా పాటించాలి



**- మై హోం యూనిట్ హెడ్ శ్రీనివాసరావు**

మేళ్లచెరువు జనవరి 11 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ పరిశ్రమ ప్రాంగణంలో శనివారం జరిగిన రహదారి భద్రతా నియమాల వారోత్సవాల సభలో మై హోం యూనిట్హెడ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నియమాలను ప్రత్యేక శ్రద్ధతో పాటించాలని కోరారు. రహదారి భద్రతా నియమాలను పాటించకపోవడం వలన, ట్రాఫిక్ రూల్స్ను పాటించకపోవడం వలన, అతివేగం, నిర్లక్ష్యం వల్ల, మత్తు పదార్థాలు తాగి డ్రైవింగ్ చే యడం వల్ల, సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రతినిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా ని యమాలను పాటించాలని, పరిమిత వేగమును పాటించాలని, సీట్ బెల్ట్ ధరించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, క్రమశిక్షణతో వాహనములను డ్రైవింగ్ చే యాలని కోరారు. తల్లిదండ్రులు తమ తమ పిల్లలకు రోడ్డు భద్రతా నియమాల గురించి గట్టిగా చెప్పాలని అన్నారు. రహదారి భద్రతా నియమాల కరపత్రాలను ఆ విష్కరించారు. భద్రతా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ అధికారులు డాక్టర్ నాగేశ్వరరావు, నరేందర్, సూర్యనారాయణ, వీరనాయుడుతోపాటు అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు, కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కూడారై ఉత్సవం



**- రామాలయం, ఆంజనేయస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు**

హుజూర్నగర్టౌన్ జనవరి 11 ప్రభాతవార్త

హుజూర్నగర్ పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్రస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో కూడారై ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రామాలయంలో ప్రత్యేకంగా తయారు చేసిన పాయసాన్ని 108 గంగాళాలతో నైవేద్యం, ఆంజనేయస్వామి దేవాలయంలో దాతలు సింగిరికొండ కరుణాకర్, పెద్దారపు శంకర్ లు ఇచ్చిన 200 గంగాళాలతో పాయసాన్ని నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రామాలయంలో మహిళలు తిరుప్పావైని వీ నుల విందుగా గానం చేశారు. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని పల్లకీలో ఉంచి దేవాలయం చుట్టూ ముమ్మార్లు ప్రదక్షిణ చేశారు. సాయంత్రం వేళ భక్తులు బోనాల శ్రీనివాస్ చంద్రకళ దంపతులు హనుమంతు వాహనసేవ జరిపించారు. ఆంజనేయస్వామి ఆలయంలో గోదా యువతరంగిణి అధ్యక్షురాలు గుండా సుశీల ఆధ్వర్యంలో సుమతి, దాసా సత్యవతి, మాశెట్టి ఇందిర, ఘూన్సీ, పద్మావతి, సరస్వతిలు పాయసం తయారు చేసి ఆలయాల అర్చకులు కృష్ణమాచార్యులు ద్వారా గోదాదేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, అర్చకులు మురళీకృష్ణమాచారు ్యలు, బ్రదేవాలయ చైర్మన్ పొలిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, వై.వి.రామారావు, భవాని తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవ సాంప్రదాయంగాకూడారై గంగాలమహోత్సవం



నేరేడుచర్ల జనవరి 11 ప్రభాతవార్త

ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా నేరేడుచర్ల పట్టణము మండలంలోని ఆలయాల లో శనివారం కుడారై గంగాల మహోత్సవాన్ని శ్రీ వైష్ణవ సాంప్రదాయ సిద్ధంగా వైభవంగా నిర్వహించారు, స్థానిక తహసిల్దార్ కార్యాలయ సమీపంలోని శ్రీ కోదండ రామాలయం లో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో దిర్శించర్లలోని కోదండ రామాలయంలో పెంచకల్ దిన్న గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసాచార్యులు. ఉపేంద్ర శర్మ. వెంకటరమణ శర్మ. ఇరువంటి శ్రీనివాస శాస్త్రి. హరి సురేష్ కుమార్ శర్మ. అన్నంబొట్ల పణికుమార్ ల ఆధ్వర్యంలో ఆలయాల లో దేవతామూర్తులను, ధనుర్మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ గోదా రంగనాథ స్వాముల ఉత్సవ విగ్రహాలను ఆకర్షణీయంగా అలంకరించి 108 గిన్నెలలో ప్రసాదాన్ని నింపి నివేదన చేశారు, భక్తుల గోవింద నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం కనిపించింది, శ్రీ కోదండ రామాలయంలోఆలయ శాశ్వత ధర్మకర్త రాచకొండ రామచందర్ రావు , ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పులిజాల వెంకట రమణారావు, రాచకొండ నాగ మాధవ్, మురారి శెట్టి రమేష్, ఉప్పల కృపాకర్, యడవల్లి వెంకటరెడ్డి, రాగిరెడ్డి గోపాలరెడ్డి, తదితరులు ఏర్పాట్లను పరిరక్షించారు,

# క్రీడా పోటీల ద్వారానైపుణ్యం పెంపవుతుంది

**..కల్లూరు లో ప్రారంభమైన రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు**

నేరేడుచర్ల జనవరి 11 ప్రభాతవార్త

క్రీడా పోటీల ద్వారా క్రీడాకారుల లో నైపుణ్యం పెంపొందుతుందని హుజూర్ నగర్ సీఐ చరమందరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చలసాని శ్రీనివాసరావు, చలసాని ఫౌండేషన్ చైర్మన్ చలసాని రాజీవ్ లు అన్నారు, శనివారం నేరేడుచర్లమండలంకల్లూరు గ్రామంలో రాజీవ్ అన్న యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ. ఈ క్రీడా పోటీలలో ఉత్తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎదగాలని సూచించారు, ప్రభుత్వం క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈనెల 12న కబడ్డీ పోటీలను చూసి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కల్లూరు గ్రామానికి వస్తున్నట్లు మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్. నాయకులు లచ్చయ్య, రామారావు, పట్టయ్య, మాధవరావు, సత్యనారాయణ, భాస్కరరావు, జ్యోతి బాబు, సురేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, వినోద్, హుస్సేన్, ప్రేమ్ కుమార్, గురవయ్య, హరికృష్ణ, భార్గవ్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.






## జాన్పహాడ్ సైదులుబాబా దర్గా ఉత్సవాలకు ఆహ్వానం

హుజూర్నగర్టౌన్ జనవరి 11 ప్రభాతవార్త



హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని పాలకీడు మండలంలోని ప్రముఖ జాన్పహాడ్ సైదులుబాబా దర్గా ఉత్సవాలు ఈనెల 22 నుంచి 25 వరకు రావలసింది గా పట్టణంలోని పలువురు ప్రముఖులకు శనివారం ఆహ్వాన పత్రికలు అందజేసి ఉర్సు ఉత్సవాలకు రావలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్రావుకు ఉత్సవ కమిటి సభ్యులు ఆహ్వానం అందజేసి ఉత్సవాలకు రావలసిందిగా కోరారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్రావు మాట్లాడుతూ కుల, మతాలకతీతంగా అనేక సంవత్సరాల నుండి ఉమ్మడి రాష్ట్రంలో ప్రముఖ ఉర్సు ఉత్సవాలు జరిగే జాన్పహా డ్ సైదులుబాబా ఉత్సవాలు శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. దర్గా అభివృద్ధి కోసం మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి రూ.80లక్షలు నిధులు ఇచ్చిభక్తులకు కావలసిన సౌకర్యాలు, రహదారులు, ఇతర ఏర్పాట్లకు సహకారం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ముజావర్ సయ్యద్ జానీ బాబా, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సైదామేస్త్రీ, ముస్తఫా, అనీఫ్, ఇతర ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్బుల ముగ్గుల పోటీలకు విశేష స్పంద

**. విజేతలకు బహుమతుల ప్రధానం**

నేరేడుచర్ల జనవరి 11 ప్రభాతవార్త




సంక్రాంతి పండుగ సందర్భంగా నేరేడుచర్లలో శనివారం వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది, ఈ ముగ్గుల పోటీ లో మొదటి బహుమతి మా శెట్టి నర్మద ద్వితీయ బహుమతి జె శివాని, తృతీయ బహుమతి టి ఉష్యశ్రీ, ప్రోత్సాహక బహుమతులు ఏ. అనంతలక్ష్మి, జి స్వప్న, జె సాయి తులసి లు గెలుపొందగా వీరితోపాటు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందజేశారు, న్యాయ నిర్ణయితలుగా జిగిని నర్సా కుమారి, మురారిశెట్టి శ్రీదేవి, స్రవంతిలు వ్యవహరించారుఈ కార్యక్రమంలో వాసవి జిల్లా పిఆర్ఓ గరిణె అరుణకుమారి, జిల్లా చైర్మన్లు కొత్త లక్ష్మణ్, కందిబంవాసంతి, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, వాసవి వనిత క్లబ్ ల అధ్యక్షులు ఈగ శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శులు అయిత కృష్ణ సుమంత్, గరిణె జ్యోతి కోశాధికారులు నకరికంటి వంశీకృష్ణ చెరుకు కవిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరిసత్యనారాయణ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, మురారి శెట్టి రమేష్, ఊటుకూరి నటరాజ్, జులూరి అశోక్ పోలిశెట్టి వెంకటేశ్వర్లుపాల్వాయి గోపాలకృష్ణ గుంటూరు మధు రాచకొండ శోభా రాణి గరిణె రాధిక కంది బండ నర్మద రాచకొండ ధనమ్మ రాచకొండ శోభా రాణి కందిబండ హరి ప్రసాద్, కందిమండ రోజా కొత్త పద్మ కందిబండ రజిని వెంపటి వెంకన్న, కరుణ, కొత్త మాధురీ తదితరులు పాల్గొన్నారు




# యాదగిరిగుట్టలో ఘనంగా జరుగుతున్న అధ్యయనోత్సవాలు

### -కృష్ణాలంకారం, గోవర్ధన గిరిధారి అలంకారాల్లో దర్శనమిచ్చిన స్వామి వారు
### -అధిక సంఖ్యలో వీక్షించి తరించిన భక్తజనం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమైన అధ్యయనోత్సవాలలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శనివారం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం అధ్యయనోత్సవాలలో భాగంగా దివ్య ప్రబంధ పారాయణములను పారాయణీకులచే నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి వారి శ్రీవేణుగోపాల



స్వామి (కృష్ణాలంకారం)లో గావించి భక్తుల దర్శనార్ధం ఆలయ తిరువీధులలో ఊరేగింపు వేడుకగా వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాంచరాత్రాగమ రీత్యా ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, వేదపండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి నిత్యారాధనల అనంతరం అధ్యయనోత్సవాలలో భాగంగా ద్రావిడ ప్రబంధ సేవా కాలం పారాయణిక స్వాములచే అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీస్వామి వారిని గోవర్ధన గిరిధారిగా అలంకరించి భక్తుల దర్శనార్ధం ఆలయ తిరువీధులలో ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలలో భాస్కరాయణి నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## యాదగిరీషుని దివ్యవిమాన గోపురానికి విరాళం

*యాదగిరిగుట్ట, జనవరి 11, ప్రభాతవార్త :*



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింప -ఁస్వామి వారి దేవస్థానంలో నిర్మిస్తున్న దివ్య విమాన గోపురముకు బంగారు తాపడము నిమిత్తము పిన్నపురెడ్డి లక్ష్మీ మోహన్ రెడ్డి శనివారం రూ.1,0 5,000ల విరాళము కార్యని ర్వాప -ణాధికారి భాస్కర్ రావుకు అంద జేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అదికారులు లక్ష్మీమోహన్‌రెడ్డికు ప్రత్యేక దర్శన ఏర్పాట్లను గావించారు. దేవస్థానం ఆవరణంలో ముఖ మండపం వద్ద వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## శ్రీ భక్త మార్కండేయ గణపతి నవగ్రహ దేవాలయ నిర్మాణానికి విరాళం

*యాదగిరిగుట్ట, జనవరి 11, ప్రభాతవార్త :*

యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ గణపతి నవగ్రహ దేవాలయ నిర్మాణం కోసం దాతలు విరాళాలను అందజేస్తున్నారు. యాదగిరిగుట్టకు చెందిన గోర్ల పద్మ భాస్కర్ ఒక లక్ష 116 రూపాయలు, గొర్ల పావని శేఖర్ ఒక లక్ష రూపాయలు, సుంచు కవిత డాక్టర్ చందు ఒక లక్ష 116 రూపాయలు మిరియాల లక్ష్మి ఒక లక్ష 116 రూపాయలను దేవాలయ నిర్మాణానికి విరాళంగా అందజేశారు .ఈ కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి అన్న సత్రం కార్యనిర్వాహక అధ్యక్షుడు దికొండ జోగయ్య, యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దికొండ వెంకటేష్,



ఉపాధ్యక్షులు ఎర్రగుంట్ల శేఖర్, సహాయ కార్యదర్శి ఎక్కలదేవి భాస్కర్, అఖిల భారత పద్మశాలి అన్న సత్రం కోశాధికారి బడుగు మల్లేష్, సహాయ కార్యదర్శి గుజ్జ బలరాం, ధర్మకర్తలు గుజ్జ నిర్మల, భోగ పురుషోత్తం, పులగం కైలాసం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు ఎక్కలదీవి నరహరి, దుస్స యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ, మండల నూతన అధ్యక్షులు నియామకం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*




యాదగిరిగుట్ట మండల, పట్టణానికి నూతన అధ్యక్షులను ఎంపిక చేస్తూ ఆ పార్టీ జిల్లా ఎన్నికల అధికారి శనివారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి కర్రె ప్రవీణ్, మండలానికి గుంటుపల్లి మహేశ్వరిని ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కర్ర ప్రవీణ్ మాట్లాడుతూ .. పార్టీ బలోపేతానికి నూతన ఉత్తేజంతో కృషి చేస్తానని, వచ్చే మున్సిపల్ ఎలక్షన్లో బిజెపి సత్తా చాటుతుందని పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి మరొకసారి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అదేవిధంగా పట్టణం నుండి జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా ఆకుల చంద్ర మోళి, మండలం నుండి జిల్లా కౌన్సిల్ మెంబర్‌గా మహేష్‌లు సైతం ఎన్నికయ్యారు.

## నేత్ర,శరీర,అవయవ దానం చేయండి

*.ఆలేరు జనవరి 11 ప్రభాతవార్త*

నేత్ర,శరీర,అవయవ దానం చేయండి ప్రాణ దాతలు కండి అని తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి కె.శంకర్ రావులు అన్నారు.శనివారం వారు ఆలేరు లో మాట్లాడుతూ సమాజ హితం కోరి, స్వచ్ఛందంగా అవయవ దానం చేసి,స్ఫూర్తి గా నిలువాలన్నారు.ఒక్క పార్థివ దేహం తో 100 మంది వైద్య విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకుంటారన్నారు. శాస్త్ర పరిశోధనకు కూడా తోడ్పడుతుందన్నారు. పార్థివ దేహం కాలుస్తే బూడిదవుతుంది పాతి పెడితే మట్టి అవుతుంది అంటారు కాళోజి గారు. కాబట్టి మరణానంతరం మనందరం సామాజిక బాధ్యతగా భావించి, మరణానంతరం శరీర దానం చేసి,తమ జీవితాలను ధన్యం చేసుకుందాం అన్నారు, నేత్ర శరీర అవయవ దానాలు మానవాళికి మహా ఉపయోగాలని, మరణానంతరం అందరం నేత్ర అవయవ శరీర దానాలు చేయడానికి ముందుకు రావలసిందిగా కోరారు. వివరాలకు 8790548706 సెల్ నెంబరుకు సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సేవా సదనం వ్యవస్థాపకులు,ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు పి.ఉపేందర్ రెడ్డి , సీ ఎచ్.దళపతి, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్,రామ కృష్ణా రావు,సుజాత,మండల రవీందర్, సాయి రెడ్డి, కె. సతీష్ రెడ్డి, డీ.రాధాకృష్ణన్,పద్మజ,ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా,సాయి బాబా,మధు సుధన్ తదితరులు పాల్గొన్నారు,



## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

*తుర్కపల్లి, జనవరి 11 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ కౌసల్య దశరథ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను విద్యార్థులు ,తల్లిదండ్రులు ఆనందోత్సాహల తో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ ,ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి ,రాధా, శిరీష, శైలజ ,రాజేశ్వరి, లావణ్య, కల్పన ,జికియ ,విద్యార్థులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

*ఆలేరు జనవరి 11 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణ కేంద్రంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో ఆలేరు పట్టణ పద్మశాలి ,చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు సిల్క్ సంఘం అధ్యక్షుడు పద్మశ్రీ చింతకింది మల్లేశం, ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ ,చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గట్టు రాజు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారుల వ్యవస్థ పట్ల ఉన్నతమైన ఆలోచనలు చేసి నేతన్నలకు 168 కోట్ల రూపాయలు నేతన్నకు చేయూతగా విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. సబ్సిడీపై సంవత్సరానికి నేతన్నకు చేయూత పథకం కింద 24 వేల రూపాయలు మంజూరి, త్రిఫ్ట్ పథకం గతంలో 36 నెలల గడువుతో ఉండగా ఇప్పుడు దాన్ని 24 నెలలకు కుదించినందుకు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, కంద్రాజ్ వెంకటేశ్వర్లు, అంగడి ఆంజనేయులు, పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు బాలస్వామి, బడుగు జాంగిర్, ఉదయ్, ఎలగందుల సిద్దులు, భోగ సంతోష్, చింతకింది రామానుజం, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

*తుంగతుర్తి.జనవరి 11. ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లోసర్పంచ్. ఎంపీటీసీ. జడ్పిటిసి ఎన్నికల్లో నిలబడే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుతాటికొండ సీతయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలోపాల్గొని మాట్లాడారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలనుమోసం చేసిందని అన్నారు.మరోసారి మోసం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంరైతు భరోసా 12 వేల రూపాయలు ఇస్తామని బూటకపు మాటలు చెబుతుందని అన్నారు.మరోసారి ప్రజలు మోసపోకుండా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పే విధంగా



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో గుండ గాని రాములు గౌడ్. మాజీ వైస్ ఎంపీపీ.మట్టిపల్లి శ్రీశైలం.దొంగరి శ్రీనివాస్.గాజుల యాదగిరి.కొండగడుపుల నాగయ్య.ఆంగోత్ నరేష్.మట్టిపల్లి వెంకట్.గుడిపాటి వీరయ్య. గోపగాని శ్రీనివాస్.గోపగాని వెంకన్న.ఉప్పుల నాగమల్లు.మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*



జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ రాష్ట్ర మూడవ మహాసభల సందర్భంగా ఈనెల 20 నుండి 24 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జరిగే ఇంటింటికి సిపిఎం కు ప్రజలంతా సహకరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక కార్మిక పోరాటాలకు నిలయమైన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈ మహాసభలో రాష్ట్రంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మిలు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, చేతి వృత్తుదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక తీర్మానాలు చేరినట్లు చెప్పారు. ఈ మహాసభ సందర్భంగా జనవరి 25న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ సభకు సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ హాజరవుతున్నారని చెప్పారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో దేశ ప్రజానీకానికి చేసింది ఏమి లేదన్నారు. 10 సంవత్సరాల బిజెపి పాలన మహిళలకు, దళితులకు, బలహీన వర్గాలకు ముస్లిం మైనార్టీలకు రక్షణ కరువైంది అన్నారు. ఐక్యంగా ఉన్న దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలను బిజెపి రెచ్చగొడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రుణమాఫీ నేటికీ పూర్తి కాలేదని, రైతు భరోసా నిధులు విడుదల చేయలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పిన హామీ అమలు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు గురించి రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

*ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)*

168 కోట్లతో చేనేత అభయ హస్తం ద్వారా నేతన్నలకు పొదుపు ,భద్రత ,భరోసా పథకాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలపడం అర్షనీయమని సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా చేనేత సహకార సంఘంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని చేనేత, జౌళి కార్మికులకు ఈ అభయ హస్తం పథకం ద్వారా అభివృద్ధికి భరోసా కలుగుతుందని అన్నారు.చేనేత అభయ హస్తం పొదుపునిది, భద్రత ,భరోసా మూడు పథకాలకు ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ,మాజీ మంత్రివర్యులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,జౌళి శాఖ ఉమ్మడి జిల్లా ఏడి ద్వారక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .అలాగే సూర్యాపేట జిల్లా చేనేత సహకార



సంఘం శిథిలావస్థకు చేరుకుందని దీనిని పునర్నిర్మాణానికి మాజీ మంత్రివర్యులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి సహాయ సహకారాలతో పునర్నిర్మాణానికి అవకాశం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు నరసింహారావు, కోశాధికారి బాల్నే మల్లయ్య, ఆ సంఘ నాయకులు నాగుల శ్రీనివాస్ , ముశం హరి , యలగందుల సాయినేత, సంగిశెట్టి ఆంజనేయులు,మోత్కూరి, మధు ముషం వెంకటనారాయణ,రుద్ర దామోదర్ , యలగందుల లక్ష్మయ్య, జెల్ల శివాజీ ,సూరపల్లి మార్కండేయ ,భీమనపల్లి వెంకటేశ్వర్లు జెల్లా సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎఫ్ టి యు ల విలీన సభను జయప్రదం చేయండి

*'.మద్దిరాల /జనవరి 11:ప్రభాతవార్త*

:బావసారూప్యత కలిగిన రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్ టి యు లు జనవరి 18న కొత్తగూడెంలో జిల్లా కేంద్రంలో విలీనం కానున్నాయి. ఈ సందర్భంగా ఐక్యత సభ నిర్వహిస్తున్నట్లు, ఆ సభకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం హాజరుకావాలని ఐఎఫ్ టి యు సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. మద్దిరాలమండల కేంద్రంలో విలీన సభ పోస్టర్లను ఆవిష్కరించి .ఈ సందర్భంగా గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ 1978లో గౌహతిలో ఐ ఎఫ్ టి యు ఉన్నతమైన రాజకీయ లక్ష్యంతో,విశాల కార్మిక క్షేత్రంలో ఆవిర్భవించిందని నాటి నుండి కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై సమశీల పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు కార్మిక వర్గపు మౌలిక లక్ష్యాలను విస్మరించి వ్యవహరిస్తున్నాయని ఈ నేపథ్యంలోనే ఐ ఎఫ్ టి యు ఏర్పడి బలమైన విప్లవ కార్మిక ఉద్యమ నిర్మాణం కోసం, విస్తరణకై కృషి చేస్తుందని అన్నారు. నాటు నుండి అనేక ఆటుపోట్ల కు ఎదుర్కొంటూ చీలికలకు కూడా గురైందని, దేశ కార్మిక వర్గం ప్రతికూల పరిస్థితుల లో రెండు ఐఎఫ్ టి యు లు విలీనం కానున్నాయని అన్నారు. దేశంలో శాశ్వత స్వభావం కలిగిన పనులలో కూడా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ తాత్కాలిక కార్మికులను వినియోగిస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారని, కనీస చట్టబద్ధ హక్కుల ను నిరాకరిస్తున్నారని దీనితో పర్మినెంట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని అన్నారు.



భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కార్పొరేట్లకు అప్పగించే విధానంను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బోర్డు వెబ్సైట్లో చేర్పులు, మార్పులు చేయడం వలన కార్మిక వర్గం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.రాష్ట్రంలో ఆటో,హమాలీ కార్మికులు లక్షలాది మంది ఉన్నారని వీరికి సమగ్రమైన చట్ట బద్ధ హక్కులు కల్పించాలని,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు నాగెళ్ళి రాం నర్సయ్య, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మరికంటి ఉపేందర్, బర్పటి శ్రీను, కళింగం,మాదను రమేష్, ఉండరీ ఉపేందర్,భాస్కర్,సుధాకర్,వెంకట సోములు,కృష్ణ,ప్రసాద్, బరపటీ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా కుడారైమహోత్సవం

*ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)*

సూర్యాపేట పట్టణంలోని బొడ్రాయి బజార్ నందు గల వేదాంత భజన మందిరం నందు ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గోదాదేవిలకు నైవేద్యంగా వెన్నను సమర్పించే కుడారై మహోత్సవం శనివారం కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మికాంత్ శ్రతి దంపతులు ఆలయంలో జరిగిన పూజలో పాల్గొని 108 కుడారై పాయసములను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వేదాంత భజన మందిరం నందు చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో భక్తులకు కుడారై పాయసం అందిస్తున్నారని, వారికి భగవంతుని ఆశీర్వాదం కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి నకరకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ జెడ్ సి చల్లా లక్ష్మయ్య, శీలా శంకర్, చిత్తలూరి శ్రీధర్, చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న చేనేత కార్మికులు

*తిరుమలగిరి జనవరి 11 ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని చేనేత కార్మికుల స్థితి గతులు మార్చి వారి జీవన ప్రమాణాలు పెంచే విధముగా నేతన్న పొదుపు పథకం,నేతన్న భరోసా,నేతన్న భద్రత లాంటి పథకాలు వచ్చే నెల ఫిబ్రవరి 1వ తారీకు నుండి అమలు చేయాలని బి వీ జారీ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి,చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు కు మరియు చేనేత కమిషనర్ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యార్ కు కృతజ్ఞతలు తెలియచేస్తూ తిరుమలగిరి చేనేత సహకార సంఘం లో మండల చేనేత కార్మికులు మహిళా కార్మికులు భారీ ఎత్తున హాజరై వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భముగా చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి వంగరి బ్రహ్మం నేత మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన పథకాలు సమగ్రం గా వాడుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో చేనేత ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి రాములు, దుస్స రామ్మూర్తి, మద్దూరి వెంకటయ్య, వంగరి సోమకృష్ణ,ఎనగందుల రవి,మద్దూరి శేఖర్,కొక్కుల సోమనర్సయ్య, వంగరి కోటయ్య,వీరబతిని మల్లయ్య, వంగరి పెద్ద సోమయ్య,వెంగలి పాండయ్య,అమృతం రాజు, వంగరి సోమయ్య, దుస్స సత్యనారాయణ, వెంగలి మధు,రాపోలు కొండయ్య,అక్కల ఉప్పలయ్య,మద్దూరి వెంకన్న, మహిళ కార్మికులు కల్యాణి, గీత,వెంకటమ్మ,ప్రమీల, నర్మద,భాగ్య,దీపిక,పద్మ, సుభద్రా,రాధిక,మధురమ్మ,జ్యోతి,యశోద తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘము మండల కమిటీ ఎన్నిక

*మద్దిరాల /జనవరి 11:ప్రభాతవార్త:*

రెడ్డి సంఘము మండల కమిటీ ఎన్నికను రెడ్డి సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఉపేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సూరకంటి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం నాడు ఎకగ్రవంగా ఎన్నుకోవడం జరిగింది. రెడ్డి సంఘము మద్దిరాల అధ్యక్షులు గా ఏలిపేద్ది మల్లారెడ్డి, ప్రధానకార్యదర్శి గా గుడా వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు బద్దం సంజీవ రెడ్డి, శేరి వెంకట్ రెడ్డి, యువజన అధ్యక్షులు గా ఏలేటి శ్యామ్ రెడ్డి, యువజన ఉపాధ్యక్షులు ఎల్లు అశోక్ రెడ్డి, యువజన కార్యదర్శి నల్ల మధు రెడ్డి ఎన్నికయారు.ఈ సందర్బంగా అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఐదేళ్లల్లో చౌటుప్పల్ విద్యా హాబ్ కానుంది

## ఐఆర్ఎ ప్రధమ వార్షికోత్సవ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



*చౌటుప్పల్, జనవరి 11 ప్రభాతవార్త*

రానున్న ఐదేళ్లల్లో చౌటుప్పల్ విద్యా హాబ్‌గా మారబోతుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక వలిగొండ రోడ్డులో గల కళ్లెం పెంటారెడ్డి కాలనీలోని ఐఆర్ఎ గ్లోబల్ స్కూల్ ప్రధమ వార్షికోత్సవ వేడుకలను శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ జ్యోతి ప్రజ్వల చేసి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి ఈ ప్రాంతానికి వచ్చి సేవే లక్ష్యంగా కార్పోరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు చెందిన చిన్నారులకు అందించాలన్న లక్ష్యంతో ఐఆర్ఎ గ్లోబుల్ స్కూల్‌ను ఏర్పాటు చేసి ఆ దిశగా ముందుకు సాగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వాహకులను ఆయన అభినందించారు. విద్యతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో, క్రీడల్లో సైతం తమ నైపుణ్యాన్ని మరింత మెరుగు పర్చుకునేలా ప్రతి విద్యార్థినీ, విద్యార్థులను తీర్చిదిద్దిలని ఆయన సూచించారు. చక్కటి ప్రశాంతమైన వాతావరణంలో పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మొదటి సంవత్సర వేడుకలను భారీ ఎత్తున నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో రెట్టింపు స్థాయిలో వేడుకలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎ గ్లోబుల్ స్కూల్ చైర్మన్ నీనాల శ్రీకాంత్, ప్రిన్సిపల్ కొట్టం రాజశేఖర్‌రెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ వాసులు బొక్క విక్రమ్‌రెడ్డి, బొంగు గోపాల్‌గౌడ్, బొంగు వెంకటేశంగౌడ్, బూర్గు లెనిన్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రినిటీ స్కూల్‌లో సక్రాంతి ముగ్గుల పోటీలు

*చౌటుప్పల్, జనవరి 11 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలోని పలు విద్యా సంస్థల్లో శనివారం సంక్రాంతి ముగ్గుల పోటీలను కన్నుల పండుగగా నిర్వహించారు. ట్రినిటీ విద్యా సంస్థల ఆద్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ మన ఇండ్ల వద్ద రోజు ముగ్గులు వేయడం, బోగి మంటలు, బొబ్బమ్మల ఏర్పాటు తదితరాలను వివరించారు. ఈ సందర్భంగా ముగ్గుల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. వేడుకల్లో గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ ట్రస్టు మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జనగాంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 11 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామంలో 2007–08 పదో తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్స్ మనీ స్పాన్సర్ ఆమనగంటి తిరుమలేష్, కురిమిద్దె లింగస్వామి, ఐతరాజు అబ్దుల్లాలు మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించుకోవాలని, గెలుపు, ఓటమీలను సమానంగా స్వీకరించి గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి చేనేతల పాలాభిషేకం



*చౌటుప్పల్, జనవరి 11 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం దీర్ఘకాలికగా ఎదురు చూస్తున్న న్యాయమైన పథకాలను ప్రకటించిన సిఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చేనేత సహకార సంఘాల వద్ద చేనేత నాయకులు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకాలు నిర్వహించారు. చౌటుప్పల్ చేనేత సహకార సంఘం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పర్సన్ ఇంచార్జీ కందగట్ల భిక్షపతి, గోశిక రవి, మార్కండేయ దేవస్థాన అధ్యక్షులు గోశిక నర్సింహా, గోశిక వినయ్‌కుమార్, సుంకి రవి, కర్నాటి జనార్ధన్, బీమయ్య, కోటేశ్వర్, గుర్రం పాండురంగం తదితరులున్నారు. అదే విధంగా చౌటుప్పల్ చేనేత అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్నాటి జనార్ధన్, సుంకి రవికుమార్, బాల్యం అనిల్, బోగ వెంకటేశం, వనం వైకుంఠం, పెండెం పురుషోత్తం తదితరులున్నారు. కొయ్యలగూడెం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పర్సన్ ఇంచార్జీ గడ్డం జయశంకర్, మాజీ ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ, ఏలె భాస్కర్, గుర్రం వెంకటేశర్వుల, జెల్లా వెంకటేశం, గుర్రం రమాశంకర్, వర్కాల సూర్యనారాయన, పిస్కె నరేందర్, గడ్డం బాలయ్య, గంజి మార్కండేయ, పొట్టబత్తిని హరేకృష్ణ, వడ్డెపల్లి వెంకటేశం, మాచర్ల కృష్ణ, గడ్డం నర్సింహా, గంజి శ్రీనివాస్ తదితరులున్నారు. అదే విధంగా ఎస్.లింగోటం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జెల్లా లక్ష్మీనారాయణ, గడ్డం భాస్కర్, గంజి గణేష్, తదితరులున్నారు.

# సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులు ప్రారంభం

*నేరేడుచర్ల జనవరి 11 ప్రభాతవార్త*



నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో"పీఎం శ్రీ" పథకంలో 13 లక్షల రూపాయలతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత లుప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమరారపు లలిత పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఏఈ శ్రీనివాస్ రెడ్డి,అమరారపు భరత్ శ్రీనివాస్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు

# జ్ఞాన సరస్వతి దేవాలయంలో వైభవంగా కూడారై ఉత్సవం

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 11, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో శనివారం కూడారై ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రాతః కాలంలో మహిళలు స్వయంగా పాయసాన్ని తయారు చేశారు. కృష్ణా, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేసి తిరుప్పావైని శ్రావ్యంగా గానం చేశారు. తర్వాత రంగు రంగుల రంగవల్లులు చక్కగా దిద్ది వాటిపై 108 పాయసం గిన్నెలతో స్వామివారికి నివేదించారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు గోపికలతో పాయసాన్ని ఆరగించిన వృత్తాంతాన్ని టి.టి.డి ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ తిరుప్పావై ప్రచారకులు శ్రీమాన్ ముడుంబై దామోదరా చార్యులు కళ్ళకు కట్టినట్టుగా ఈ సందర్భంగా భక్తులకు చక్కగా వివరించారు. హరి నామం, జై శ్రీమన్నారాయణల నినా దాలతో దేవాలయం మార మోగింది. అలాగే సాయంత్రం వేళ నాగేశ్వరరావు,జయశ్రీ దంపతులు, వెంకటేశ్వర స్వామి భక్తి మండలి మహిళలు అమ్మవారికి సౌభాగ్య పూజను వైభవంగా నిర్వహిం చారు.



వివిధ రకాల పూలు, ఫలములతో పాటు పంచ వస్తువులైన పసుపు, కుంకుమ, గాజులు, పూలు, కాటుకల తో అవ మ్మవారినీ, స్వామినీ ఆలంకరింప జేశారు. భక్తుల ఒ రవడితో దేవా లయం కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు పొట్టు ముత్తు సోమ లక్ష్మి, శ్రీలత అప్పారావు, జానకి, చంద్రకళ, అర్చకులు పు రుషోత్తమ శర్మ, భక్తులు ఉపేందర్, మమత పాల్గొన్నారు.

# అమరవరపు సతీష్ కి అరుదైన అవకాశం

*గరిడేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త*

మండలం పరిధిలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ కి అరుదైన అవకాశం లభించింది. ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ అవకాశం రావడం సతీష్ కి రెండోసారి కావడం విశేషం. డప్పు కళాకారుడు జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ ఆధ్వర్యంలో తెలంగాణ మట్టి కళారూపమైన డప్పు దరువును ఢిల్లీ రాష్ట్రపతి భవన్ లోని కర్తవ్యాపత్ లో వినిపించనున్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో రెండవసారి అవకాశం కల్పించడం పట్ల ఇస్తారు



బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందే భాస్కర్, తెలంగాణ భాష సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, భారత సంగీత నాటక అకాడమీకి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అంతరించిపోతున్న డప్పు దరువుకు ప్రాణం పోస్తున్న సతీష్ కి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రెండవసారి పాల్గొనే అవకాశం కలగటం పట్ల పలువురు అభినందించారు.

# ఆశా వర్కర్లకు చీరల పంపిణీ

*నేరేడుచర్ల జనవరి 11 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు విరాళంగా అందజేసిన చీరలను శనివారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలకసరితలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సేవలను గుర్తించి చీరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ వేమూరి నాగవేణి మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణ రెడ్డి ప్రముఖ న్యాయవాది సుంకరి ప్రదీప్తి నిమ్మగడ్డ సుబ్బారావు నిమ్మగడ్డ అన్నపూర్ణ తిరుపతమ్మ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



# క్యాలెండర్ ఆవిష్కరణ

*గరిడేపల్లి జనవరి 11 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ పాఠశాలలో తెలంగాణ ఒకేషనల్ ట్రైనర్స్ అసోసియేషన్ న్యూ ఇయర్ క్యాలెండర్ను టీవీ టి ఏ సూర్యాపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ టి శ్రీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఒకేషనల్ ట్రైనర్స్ అసోసియేషన్ వీటిల సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగిస్తామని తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ జి ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఒకేషనల్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

... నూతనకల్: జనవరి 11 ప్రభాతవార్త.

ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో భాగంగా గీత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గీత పనివారల సంఘం జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు తొట్ల ప్రభాకర్ గౌడ్ అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలో గౌడ సంఘం సభ్యులతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో 5400 మంది గీత కార్మికులు వివిధ ప్రమాదాలకు గురయ్యారని అందులో 775 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన తెలిపారు చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించడం గాని ప్రమాదాలకు గురై వికలాంగులుగా మారిన కుటుంబాలకు గాని ప్రభుత్వం వంతున సహాయ సహకారాలు నేటికీ అందలేదని ఆయన విమర్శించారు ప్రమాదవశాత్తు చనిపోయిన గీత కార్మిక కుటుంబానికి దాన సంస్కారాల నిమిత్తం 25వేల రూపాయలు ఇస్తానన్న మాటను నిలబెట్టుకోవాలని ఆయన కోరారు రాష్ట్రంలో రెండు లక్షల 50 వేల మంది గీత కార్మికులు ఉండగా కేవలం 10000 మందికి మాత్రమే రక్షణ కవచాలు ఇచ్చారని ఆయన తెలిపారు



మిగిలిన గీత కార్మికులకు కూడా కాటమయ్య రక్షణ కవచాలు వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు మృతి చెందిన గీత కార్మిక కుటుంబానికి 10 లక్షల రూపాయలు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు మద్యం టెండర్లలో గీత కార్మికులకు 20 మద్యం దుకాణాలను అప్పగిస్తానని ఇచ్చిన హామీ ని ముఖ్యమంత్రి నెరవేర్చని సమయంలో రానున్న ఎన్నికల్లో గీత కార్మికులు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గీత కార్మికులు బూడిద మల్లయ్య ముగ్గల్ల వెంకన్న మారగాని వెంకటచలం బండపల్లి సాగర్ బండపల్లి శ్రీనివాస్ బత్తిని లింగయ్య భూపతి వెంకన్న బత్తిని లక్ష్మయ్య బండి చంద్రు బండపల్లి లింగయ్య బీసు రామచంద్రు బిక్కి రవి పోడేటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## వాసవి క్లబ్ ముగ్గుల పోటీలు

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 104ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనిమిది వాసవి క్లబ్బుల సహకారంతో శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, వంటల పోటీలు పతంగుల పోటీలు నిర్వహించారు. గంగిరెద్దుల ఆటలు హరిదాసు కీర్తనలతో విద్యానగర్ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా 44 వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కి రేణి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై అన్ని పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం ముగ్గుల పోటీలు వంటల పోటీలు పతంగుల పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. భావితరాలకు మన పండుగల విశేషాలను తెలియజేయుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ యామ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్



ప్రెసిడెంట్ సి0గిరి కొండ రవీందర్, ఐఇసి సభ్యులు బండారు సత్యనారాయణ తోట శ్యాంప్రసాద్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ కోశాధికారి వెంపటి శబరినాథ్ ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్ రాచకొండ శ్రీనివాస్ మిర్యాల వెంకటేశ్వర్లు గుండా శ్రీదేవి గుడు గుంట్ల విద్యాసాగర్ ఆర్సీలు మిరియాల సుధాకర్ గుమ్మడవెల్లి శ్యామ్ డిస్టిక్ ఇన్చార్జిలు కలకోట లక్ష్మయ్య వంగవీటి రమేష్ గుండా శ్రీధర్ మిట్టపల్లి రమేష్, గుండా సుధా మాధురి బిక్కుమల్ల లక్ష్మి మీలా వీరమని జేసీలు చల్లా లక్ష్మయ్య తల్లాడ శ్రీనివాస్ మాడుగుల మణికంఠ గుమ్మడవెల్లి శ్రీకాంత్, 8 క్లబ్బుల ప్రెసిడెంట్లు మంచాల శ్రీనివాస్ తప్సి అనిల్ కుమార్ ఉప్పల రవి వెంపటి రవితేజ మిట్టపల్లి శ్రీదేవి దాచేపల్లి సంధ్య బొల్లం హైమావతి, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్రంలో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

) తుంగతుర్తి. జనవరి 11. ప్రభాతవార్త

గత ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అబద్దాల మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్కహామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మెయిన్ రోడ్డు పై ధర్నా. వినూతన నిరసన చేశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి. రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా కాలేదని . రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని. వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తానని చెప్పి ఇంతవరకు ఆ ఊసే లేదని అన్నారు. గృహిణులకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేశారనిఅన్నారు. పేదలకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి నా ప్రభుత్వం పేదలను ఏ విధంగా గుర్తిస్తారో అధికారులకు ఇంతవరకు గైడ్లైన్స్ ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేశారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని అనుకుంటే మార్పు కాకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే ప్రజల జీవితాల్లోమార్పు వస్తుందా అని దియబట్టారు రానున్నటువంటి



స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలను మళ్లీ మోసం చేయడానికి రైతు భరోసా 12000 ఇస్తా మనీ ముఖ్యమంత్రి మాయ మాటలు చెబుతున్నాడని అన్నారు ప్రజల మీద ప్రేమతో ఏ ఒక్క హామీ నెరవేర్చడం లేదని అన్ని అబద్ధాలే చెప్తున్నాడని అన్నారు రానున్న కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్.దొంగరి శ్రీనివాస్. మట్టిపల్లి శ్రీశైలం. తెడ్డు హరిబాబు.దూది గాని లింగయ్య. గునుగంటి యాదగిరి. వెలుగు భాస్కర్. మట్టిపల్లి వెంకట్. జటంగి రవి. గుగులోతు రవి. మల్లెపాక రాములు. గుడిపాటి వీరయ్య. శంకర్ నాయక్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

## వాగ్దేవి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 11 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని వాగ్దేవి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలువేసి గాలిపటాలు ఎగురవేయడం, సం క్రాంతి రంగవల్లులతోపాటుపొంగలి ఏర్పాటు చేసి విద్యా ర్థులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జాల జ్యోతిబాబు,ప్రిన్సిపాల్ ముదిగొండ గంగాధర్‌లు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రముఖంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు పంటలు చేతికొచ్చే సమయంలో నిర్వహించే సం క్రాంతి పండుగ విశేషంగా జరుపుకుంటారని తెలిపారు. విద్యార్థులు వివిధ పండుగల ఆవశ్యకతను తెలుసుకొని భారతీయ సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగల క్ష్మి,మౌ , సునీత,గృహలక్ష్మి,వృక్షణ,పుష్ప,నసీమా,మనోజ్ఞ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

తుంగతుర్తి. జనవరి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోనివెంపటి. గానుగుబండ. తూర్పు గూడెం గ్రామాల విద్యుత్ ఫీడర్లలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ. 11 కెవి వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుందని కావున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించాలని కోరారు

## మేధావుల సంఘీభావ సభకు భారీగా తరలి వెళ్లిన ఎం ఈ ఎఫ్ నాయకులు

.. నూతనకల్... జనవరి 11 ప్రభాతవార్త..



. హైదరాబాదులోని ఠాగూర్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎస్సీ వర్గీకరణ అమలుకై నిర్వహించే మేధావుల సంఘీభావ సభకు శనివారం మండల కేంద్రం నుండి ఎం ఈ ఎఫ్ నాయకులు భారీగా తరలి వెళ్లారు తరలి వెళ్లిన వారిలో మండల అధ్యక్షుడు ఇరుగు ముత్తయ్య రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్ ఇరుగు యాదగిరి ఇరుగు సోమయ్య ఏర్పుల లలిత విజయలక్ష్మి కాసర్ల అనిల్ గంట వెంకన్న ఇరుగు శ్రావణ్ చెరుకు నాగేందర్ పరశురాములు లక్ష్మి శ్రీకాంత్ తదితరులు తరలి

## వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు.

తిరుమలగిరి జనవరి 11 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలో పోలీసు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు వాహనదారుల లైసెన్సులు మరియు బండి ఆర్సీలను చెక్ చేశారు ఎవరికి పేపర్స్ లేకపోయినా డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేసి మందు తాగినట్లు వస్తాయి కేసులు నమోదు చేస్తున్నారు ఎలాంటి మానవులకు సంబంధించి పేపర్ లేకపోయినా వారిపై కేసును నమోదు చేశారు ఈ కార్యక్రమంలో నాగారం సిఐ రఘువీర్ రెడ్డి ఎస్ఐ సురేష్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

మోత్కూర్ జనవరి 11 ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అభయహస్తం పథకం ప్రకటించినందుకు హర్షం వెలుగుచుతూ మోత్కూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మిక శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు గుండుగోని రామచంద్ర గౌడ్ కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వంగరి రాములు చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్ది రాములు మేనేజర్ వేముల నరసయ్య కార్యదర్శి గంగుల నరసయ్య చుంచు లక్ష్మయ్య మార్కండేయ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రసాద్ తాటి లక్ష్మణ్ జల్దీ సోమయ్య తవిటి హరినాథ్ పోచం నరసయ్య గుర్రం అంబదాస్ కందుల వెంకన్న పోచం రాజు పెండెం శ్రీనివాస్ పసునూరు నారాయణ పోచం శ్రీనివాస్ రేగోటి శ్రీనివాస్ దోర్నాల నరహరి పసునూరు నారాయణ పొడాల లక్ష్మీనరసు పసునూరు సురేష్ బండారు వాసు చిందం చంద్రమోళి ఏల ఉప్పలయ్య కొంగరి శ్రీనివాస్ తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు



# జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

**ఫాస్ట్‌ట్యాగ్‌లో సరిపడ డబ్బులు లేక మొరాయించడంతో టోల్‌గేట్ వద్ద భారీగా వాహనాల**

**చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజాలను సందర్శించి ట్రాఫిక్‌ను పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారులు**








*చౌటుప్పల్, జనవరి 11 ప్రభాతవార్త*

సంక్రాంతి పర్వదినం సందర్భంగా హైద్రాబాద్‌లో నివాసం ఉంటున్న సీమాంధ్రులు కుటుంబ సభ్యులతో కలిసి స్వస్థలాలకు వెళ్తున్న సందర్భంగా శనివారం హైద్రా బాద్-విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి గ్రామంలోని టోల్ ప్లాజా వద్ద ప్రయాణికులతో కిటకిటలా డింది. కిలో మీటర్ల దూరం వాహనాలు పేరుకపో యాయి. గంటలు గడిస్తే తప్పా టోల్ గేట్ దాటే పరిస్థితి లేకుండా పోయి ంది. సంక్రాంతి పర్వదినం సంద ర్భంగా హైద్రాబాద్‌లో ఉంటున్న సీమాంధ్ర ప్రాంతానికి చెందిన వారు ప్రత్యేక వాహనాలను తీసుకుని స్వగ్రామాలకు తరలి వెళ్తున్నారు. సోమ, మంగళ వారాల్లో బోగి, సంక్రాంతి పర్వదినాలు కావడంతో ఆంధ్ర, కోస్తా ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది ఇంటి బాట పట్టారు. హైద్రాబాద్ నుంచి తెల్లవారుజాము నుంచే వాహణాల సంఖ్య గణనీ యంగా పెరిగింది. ట్రా ఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని య.ాదాద్రి జోన్ డిసిపి రాజేష్ చంద్ర, రాచకొండ ట్రాఫిక్ డిపిసి సుర్కంటి మల్లారెడ్డి, ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్‌రెడ్డిలు సందర్శించి పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా తంగడపల్లి చౌరస్తా, వలిగొండ క్రాస్ రోడ్డుల వద్ద ఉన్న రోడ్ క్రాస్‌లో బారికేట్లు ఏర్పాటు చేసి పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. పంతంగిలోని టోల ్‌ప్లాజాలను సందర్శించి జాతీయ రహదారిపై రాకపోకలను పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, టోల్‌ప్లాజా మేనేజర్, సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణపై సమీక్షించి పలు సూచలను చేశారు. శనివారం ఉదయం ఓ దశలో చౌటుప్పల్ పట్టణం దాటేందుకే గంట సమయం పట్టింది. టోల్ ప్లాజా వద్ద సంక్రాంతి పర్వదినం కావడంతో తెల్లవారు జాము నుంచే హైద్రాబాద్ వైపు నుంచి విజయవాడ, గుంటూరు వైపు భారీ ఎత్తున వాహనాలను వెల్లడం ఆరంభమయ్యాయి. కొన్ని వాహనాలకు ఫాస్ట్‌ట్యాగ్‌లో సరిపగ్గ డబ్బులు లేక, టోల్ మొరాయించడంతో వాహనాలు టోల్‌గేట్ దాటేందుకు భారీగా సమయం పడుతుంది. పండుగ కోసం ఆనందంతో బయలుదేరిన ప్రయాణికులంతా రహదారిపై పిల్లలతో నానా ఇక్కట్లకు గురయ్యారు. రాజదాని ప్రాంతం దాటిన తర్వాత భారీ ట్రాఫిక్ ఉడటంతో జాతీయ రహదారిపై ఉన్న ప్రతి హోటల్ వద్ద భారీగా వాహనాలను నిలిపి టిఫిన్స్, భోజనాలు చేసి తిరిగి ప్రయాణం సాగించారు. మండలంలోని ప్రతి గ్రామ స్టేజి వద్ద, యూ టర్న్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్, పలువురు ఎస్ఐలు, పెద్ద ఎత్తున పోలీసు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన 108 గంగాళములతో కుడార్రై మహోత్సవం

*మేళ్లచెరువు జనవరి 11 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా 300 లీటర్ల పాలు, 300 కేజీలపంచదార, జీడిపప్పు, కిస్‌మిస్, నెయ్యితో తయారు చేసిన 108 గంగాళముల కుడార్రై ప్రసాద నివేదన మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఇట్టి పవి త్రమైన ప్రసాదమును వేలాది మంది భక్తులకు అందజేశారు. 27వ తిరుప్పావై పాశురపఠనం, పారాయణములు, 21 రకాల పవిత్ర మంగళహారతులు, అభిషేకము లు, కుంకుమార్చనలు, పల్లకీసేవలు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరామమందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం లో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న కోదండ రామాలయంలో, వేణుగోపాలస్వామి ఆ లయంలో, రామాపురంలో వేంచేసియున్న రామాలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు, కుడార్రై ప్రసాద నివేదన, ఆరగింపు, పంపిణీ కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెళ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాధుని రంగభట్టరాచార్యులు, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, నల్లాన్‌చక్రవర్తులవెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకటకేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సింహాచార్యులు, జోష్యుల శ్రీరామ చంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగోపాలం, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, చీమలకొండ నాగవరప్రసాదశాస్త్రితోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## భూ కబ్జాదారుగా వస్తున్న ఆరోపణలు నిజం కాదా

**-నీకు దమ్ముంటే వీరభద్ర గుడికి వచ్చి ప్రమాణం చెయ్**

**-ఏసీపి ఆఫీసులో లైవ్ డిటెక్టర్ పెట్టుకొని మాట్లాడదాం సిద్ధమా**

**-ప్రభుత్వ విఫ్ బీర్ల అయిలయ్యకు గొంగిడి మహేందర్‌రెడ్డి సవాల్**

*యాదగిరిగుట్ట, జనవరి 11, ప్రభాతవార్త:*

శుక్రవారం దాతరపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాజీ ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పై మాట్లాడిన మాటలపై స్పందిస్తూ బీర్ల ఐలయ్యకు గొంగిడి మహేందర్ రెడ్డి స్ట్రాంగ్ సవాల్ విసిరారు. ఈ మేరకు యాదగిరిగుట్ట టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మీడియా సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుమారు తొమ్మిదిన్నర సంవత్సరాలు ఒక ప్రభుత్వ విప్పుగా ఎమ్మెల్యేగా పనిచేసిన మహిళా నాయకురాలు ప్రతిపక్ష హోదాలో ఒక స్టేట్మెంట్ ఇస్తే మహిళా నాయకురాలు అని కూడా చూడకుండా అడ్డగోలుగా మాట్లాడడం అభ్యంతరకమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడిన మాటలు .. నా భార్య గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడింది ఒక్క మాట కూడా ఎక్కువ మాట్లాడలేదు .. మరి నీకు దమ్ముంటే తీన్మార్ మల్లన్న తో మాట్లాడు అని దుయ్యబట్టారు. ఆలేరు నియోజకవర్గంలోని కొలనుపాక సంబంధించిన సర్వే నెంబరులో ఒక వ్యకి, ఒక వెంచర్ ఓనర్ నీ దగ్గరకు వచ్చింది నిజం కాదా, ఆ వ్యక్తి 18 ఎకరాల భూమి కుదవ పెట్టిన మార్వాడి వ్యక్తికి ఫోన్ చేసి బెదిరించి, స్థానిక సీఐతో బెదిరించి అందులో 10 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు. మూడు రోజులలో 150 మందికి డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ జరిగిందాంట్లో నీ ప్రమేయం లేదాసబ్ రిజిస్టార్ కు ఫోన్ చేసి బెదిరించింది నిజం కాదా..తీన్మార్ మల్లన్న కంప్లైంట్ తో స్పందించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు సబ్ రిజిస్టర్‌ను సస్పెండ్ చేసింది నిజం కాదా ప్రశ్నించారు. ఇవన్నీ నిజం కాదని నీకు దమ్ముంటే వీరభద్ర స్వామి గుడికి వచ్చి ప్రమాణం చేయి.. లేదంటే ఏసీపి ఆఫీసులో లైవ్ డిటెక్టర్ పెట్టుకొని ఇద్దరు మాట్లాడుదాం సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. మేము 10 సంవత్సరాలలో చేసిన తప్పులు ఏమిటి నువ్వు ఒక సంవత్సరంలో చేసిన భూధందాలు ఏమిటి అనేది మాట్లాడుకుందామా అన్నారు. నా పేరు పై ఏడు ఫామ్ హౌస్ లు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు కదా నా పేరు పై ఒక్క ఫామ్ హౌస్ ఉందని నిరూపించిన మొత్తం ఫార్మ్ హౌస్ లను యాదగిరిగుట్ట ప్రెస్ క్లబ్ పేరుపై గాని బీర్ల ఐలయ్య పేరుపై గాని రిజిస్ట్రేషన్ చేస్తానని అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి ఒక రూపాయి కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గణేష్ అనే వ్యక్తిని తిరుమల తిరుపతి దేవస్థానంలో నియమించి అతనికి యాదగిరి గుట్ట దేవస్థానం నుండి జీతభత్యాల పేరుపై నెలకు ఒక లక్ష రూపాయలు కట్టాలని వచ్చిన జీవోను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాల్గొన్న మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, బొట్ల యాదగిరి, బీసు చందర్ గౌడ్, గంగుల శ్రీనివాస్, సట్టు తిరుమలేష్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ, పీఏసీఎస్ చైర్మన్లు ఇమ్మడి రాంరెడ్డి, మొగులగాని మల్లేష్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, గుట్ట కౌన్సిలర్లు బూడిద సురేందర్, ఆవుల మమత సాయి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి, కోరె బిక్షపతి, ఎగ్గిడి కృష్ణ, తోటకూరి బీరయ్య, కల్వకొలను సతీష్ రాజ్, మిట్ట అనిల్, కవిడే మహేందర్, రేపాక స్వామి, దావూద్, దేవపూజ అశోక్ తదితరులున్నారు.